జవహరలాల్ రాకకు లీగ్‌వర్గాల నిరీక్షణ
—2-వ పేజీ

పండిట్ పంత్ వివరణ
—1-వ పేజీ

ఆంధ్రపత్రిక.

ఆంధ్ర విశ్వవిద్యాలయ పరీక్షా ఫలితాలు
—2-వ పేజీ

సర్ రాధాకృష్ణన్ ప్రసంగం
—4-వ పేజీ

316267

The Andhra Patrika, Madras. | Regd. No: 1118. | Vol 32. | TUESDAY, 3rd July, 1945. | No. 78. | వెల ఒకఅణా. | Founder : K. Nageswara Rao.

'కారాగారంలోవున్న ప్రతికాంగ్రెస్‌వాదీ విడుదలకావాలి'

"లేనిపక్షంలో కాంగ్రెస్‌వారు ప్రభుత్వంలో పనిచేయలేరు"

పత్రికా ప్రతినిధుల సమావేశంలో పండిట్ నెహ్రూ ఉద్ఘాటన

వైస్రాయి కార్యవర్గంలో పనిచేస్తారా అని ఒక విలేఖరి ప్రశ్న

సిమ్లా, జూలై 1. మౌలానా ఆజాద్ బస చేస్తున్న 'ఆరమ్స్‌డెల్'కు పండిట్ నెహ్రూ చేరిన కొన్ని నిమిషాలలోనే దేశీయ, విదేశీయ పత్రికా విలేఖరులందరూ ఆయనచుట్టూ మూగారు. ఈ పత్రికా ప్రతినిధుల సమావేశంలో పండిట్ నెహ్రూ తన సహజ ఉత్సాహంతో ఆవేశంతో సమాధానాలు ఇచ్చారు.



... "వైస్రాయి కొత్త కార్యవర్గంలో మీరు చేరుచేరితే, అది మీకు మనస్కరిస్తుందా?" అని ఒకవిలేఖరి నెహ్రూను ప్రశ్నించాడు. అందుకు పండిట్ నెహ్రూ ఇలా సమాధానం చెప్పాడు: "నాకు మనస్కరిస్తుందా లేదా అనే ప్రశ్నే లేదు. నన్ను ఎవరు ఎన్నుకుంటారన్నదే ప్రశ్న. కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీగాని, కాంగ్రెస్ అధ్యక్షుడుగాని ఎన్నుకొని కొత్త కార్యవర్గంలో పనిచేయమనడం వేరు; వైస్రాయి ఎన్నుకొని పనిచేయుమనడం వేరు. రెంటికీ వ్యత్యాసంవున్నది. కాంగ్రెస్ సంస్థే నన్ను ఎన్నుకున్నట్లయితే, ఒప్పుకుంటానో లేదో ఇప్పుడు చెప్పలేను. ఒప్పుకోవడమా, ఒప్పుకొనక పోవడమా అనే విషయం అప్పటి పరిస్థితులనుబట్టి, నా మనోవైఖరిని బట్టి వుంటుంది. నేను క్రమశిక్షణకు అలవాటు పడినవాణ్ణి. కొత్త కాంగ్రెస్‌సభ్యులు పాల్గొనాలని వర్కింగ్‌కమిటీ నిర్ణయించి, నన్ను ఎన్నుకున్నట్లయితే, అప్పుడు వైస్రాయికూడా ఎన్నుకోవడం కేవలం లాంఛన ప్రాయమైన విషయం. అందుచేతపరిస్థితిఎలావుంటుందో ఆలోచించుకోవలసి వున్నది. ఏది ఏలాగైనప్పటికీ ఈ విషయంలో నిర్ణయం అప్పటిపరిస్థితులపైనా, నామనోవైఖరిపైనా ఆధారపడివుంటుంది."

సుభాష్‌చంద్రబోస్

సుభాష్ చంద్రబోస్ విషయమై ... యుద్ధం సమాప్తమైన తర్వాత సుభాష్ బోస్ మనదేశం వచ్చేపక్షంలో అతనిపై పగసాధించే విధానాన్ని అవలంబించడం పొరపాటు. ...

... పరతులలో అతణ్ని తిరిగి భారతదేశం రానివ్వవచ్చు నన్నది వేరే విషయం. (కొంచెంసేపు ఆగి) ఒక భారతీయ నాయకుడు, మరొక భారతీయ నాయకుని ప్రధాన లక్ష్యాన్ని తోసిరాజనడానికి వీల్లేదు. సుభాష్ చంద్రబోస్ ప్రధాన లక్ష్యంకూడా భారతదేశ స్వాతంత్ర్య సాధనే."

అమెరికాకు బ్రాడ్‌కాస్ట్

మీరు అమెరికా ఖండానికి బ్రాడ్‌కాస్ట్ చేస్తారా అని వేసిన మరొక ప్రశ్నకు సమాధానంగా పండిట్ నెహ్రూ ఇలా తెలియజేశాడు. "బొంబాయిలో ఈవిషయమై నన్ను అడిగారు గాని, వెంటనే అలహాబాదుకు ప్రయాణమవుతున్నందు వల్ల వ్యవధి లేక పోయింది. బొంబాయిలో ఏర్పాటు చేసిన సౌకర్యాలనే తిరిగి ఏర్పాటు చేసే పక్షంలో, అమెరికా ఖండ ప్రజలను ఉద్దేశించి రేడియోలో ప్రసంగించడం నాకు ఇష్టమే."

అమెరికా వెళ్లుతారా?

త్వరలో మీరు అమెరికా వెళ్లుతారా అని ప్రశ్నించగా జవహర్లాల్ నెహ్రూ ఇలా తెలియజేశాడు: "వెళ్లడం నిజంగా ..."

"ఆహ్వానం రాలేదు"

... నుండి ఆహ్వాన మేదీ రాలేదని నెహ్రూ తెలియజేశాడు. ఇంకా ఇలా అన్నాడు మామూలుగా కాంగ్రెస్

2 వ పేజీ చూడుము.

స్వాతంత్ర్యానికి సక్రమశిక్షణమవసరం

జవాహరు పండితుని సిమ్లా ఉపన్యాసము

గాంధిజీతో టి ఆజాద్ నెహ్రూ సంప్రతింపులు

సిమ్లా, జూలై 1. నేడు ఆదివారం సిమ్లాకు పండిత జవహరిలాలు నెహ్రూగారు చేరిన రెండు గంటలకే నెహ్రూగారు ఆజాదుగారితో కలిసి మానార్ విల్లాకువెళ్లి మహాత్మా గాంధిగారిని సందర్శించారు. గాంధీజీ వద్దకు వెళ్లుటకు పూర్వం ఆజాదుగారున్నూ నెహ్రూగారున్నూ ...

సిమ్లా, జూలై 1. సిమ్లాలో "ఆరమ్స్‌డేల్" అనే భవనములో మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉంటూఉన్నాడు. అక్కడికి పండిత జవాహర్‌లాల్ నెహ్రూ వచ్చినాడు. అతడువచ్చేసరికి అక్కడ అపారముగా జన సమూహము మూగింది. అప్పుడుపండితుడు ప్రగ్రీవము (Balcony) లోకి వచ్చి నిలుచుని ఆయనకోసము నిరీక్షిస్తూ ఉన్న జనసమూహానికి దర్శనము ఇచ్చినాడు. అప్పుడు అతడు ఈ విధముగా ప్రసంగించినాడు.

"జయిలునుంచి వచ్చిన తరువాత నేను చాలా సంచారము చేసినాను. నేను ఎక్క...

... ఆరమ్స్‌డేల్ భవనమునకు వెళ్లారు. నెహ్రూగారు కిటికీలోనుంచి జనానికి దర్శనమిచ్చారు. నెహ్రూగారికి వంట్లో ఆరోగ్యంగా లేదనిన్నీ జనులు యిళ్లకు పోవలసినదనిన్నీ ఆజాదుగారు చెప్పారు.

... అయ్యేట్లు చేయవలసి ఉంది. అట్లాచేసేట్లయితే జాతీయోద్యమమును నిగ్రహించడానికి వీలులేనంత శక్తివంతము అవుతుంది.

(2-వ పేజీ చూడుడు)

కాంగ్రెస్ వర్గాల్లో ఆశాభావం

సిమ్లాసభ జయప్రదం కాగలదని నమ్మకం

(ఒక ప్రముఖ విలేఖరి)

సిమ్లా, జూన్ 30 సిమ్లాసభ సఫల ... పానం గురించిన ఊహాగానాలకు ... వేవెల్ స్వస్తివాచకం చెప్పివేసినారు. అన్ని వర్గాలవారినీ కార్యవర్గసభ్యుల పేరులకు సూచించవలసిందని కోరుతూ ... రాజప్రతినిధి తన కార్యవర్గాన్ని ఏర్పాటు ...

స్వరాజ్యభవనంపై పోలీసునిఘా తొలగింపు

అలహాబాదు, జూలై 1 స్వరాజ్యభవనంలో ఆచార్య కృపలానీ కాపురం ... కాపలా తీసేశారు. 3 సంవత్సరాలుగా ఈ ఇల్లు పోలీసు కాపలాలో ఉంది.

అ. భా. కాం. కమిటీ కార్యాలయం మాత్రం ఇంకా పోలీసుల ఆధీనంలోనే ఉంది.

చర్చిల్ అకునుఅందని పోకనుపొందని మాట

కార్మిక నాయకుడు అట్లీ నిశిత విమర్శ

లండన్, జూలై 1 నిన్నరాత్రి చర్చిలు రేడియోలో చేసిన ప్రసంగం ... అట్లీ అన్నాడు.

... ఎన్నికలవల్ల స్నేహాలు చెడిపోతాయని ఆయనన్నాడు. ...

... ఐరపార్టీ అధికారంలోకి రాకపోతే ప్రపంచంలో బ్రిటన్ పలుకుబడికి హాని ... పరిహాసాస్పదంగా ఉంది.

సంతాన ప్రదాయిని

మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలం వరకు బిడ్డలుకలుగని స్త్రీలు మా మందును వరసగా యేడురాత్రులు పుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8వ రాత్రినుండి నియమం అక్కరలేదు.

ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్ష పెట్టింది.

ఒక "ప్రెగ్నాల్" సీసాలో 7మోతాదులుండును.

వెల రు. 2/8/- పోస్టేజి రు 0-9-0 వేరు.

ఆర్డర్లను యీ దిగువ అడ్రసుకు పంపుకోండి.—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,

సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 1 (2-30)

LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

ఆగస్టు తీర్మానమే మన అనుశాసనం

జాతీయప్రభుత్వశక్తి స్వేచ్ఛలు

ఆచార్య నరేంద్రదేవ్ హెచ్చరిక

బొంబాయి, జూలై 1. ... ఆచార్య నరేంద్రదేవ్ ఈసాయంత్రం ... కాంగ్రెసు ప్రచారకుల సమావేశంలో ఉపన్యసించారు. ...

... దేశాలతో స్నేహంగా మెలగవలెను. ఇప్పటి లోకస్థితిలో శాంతి ... అయితే అంతర్జాతీయపరీక్షలో భారతదేశం జాతీయ ప్రమేయాలను ... రావాలి అని ఆచార్య నరేంద్రదేవ్ హెచ్చరించారు.

లీగ్ అధ్యక్షుని అనవసరకంగారు

రాజప్రతినిధి కార్యవర్గంలో అల్పసంఖ్యాకులకే అధిక సభ్యత్వం

పండిట్ గోవిందవల్లభ పంత్ వివరణ

సిమ్లా, జూలై 1: కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యుడున్నూ యు. పి. మాజీ ప్రధానమంత్రిన్నీ అయిన పండిత గోవింద వల్లభ పంతు ముస్లింలీగు అధ్యక్షుడు జిన్నాతో రాయబారాలు నడిపినవాడు ఎగ్జిక్యూటివ్ కవున్సిల్‌లో ముస్లింలీగు మైనారిటి అయిపోతుందనే భయాన్ని గురించి ఈ విధముగా చెప్పినాడు.

"ప్రస్తుత పథకము సరిసమాన ప్రాతినిధ్యము యిస్తున్న సంగతి అందరికీ తెలి...

... అసలుకు పరిగణించవలసింది ఈ దేశములో నివసిస్తున్నవాళ్లు. ... ప్రస్తుత స్థితిగతులలో అందరమూ ... ఏమయినప్పటికిన్నీ మైనారిటీలు మెజారిటి అవుతారు. అన్నిమైనారిటి సంఘాలవారికన్నా మూడురెట్లు ఎక్కువయిన మెజారిటీసంఘమువారు కవున్సిల్‌లో మైనారిటి అయిపోతారు.

వైస్రాయితో నెహ్రూ సమాలోచన

సిమ్లా, జులై 2: పండిట్ నెహ్రూ, వైస్రాయి వేవెల్‌ను ఈ సాయంత్రం 4 గంటలకు చూడబోతున్నాడని తెలుస్తున్నది.

సిమ్లా సభ సమీక్ష

మూడు రోజుల్లోనూ ఎనిమిదిగంటల సమావేశము

జవహరలాల్‌పై లీగ్‌వర్గాల ఆశలు

(ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి)

సిమ్లా, జూలై 1: పండిత జవహరిలాలు నెహ్రూగారు సిమ్లాకు ఎప్పుడు వస్తారా అని కాంగ్రెసు వారికంటె, ముస్లింలీగు వారే ఎక్కువ ఆతురతతో ఎదురుచూస్తున్నారు. గత వారం జరిగిన సిమ్లా సభల యందు కాంగ్రెసువారు ఎన్నివిధములుగా సమాధానానికి వచ్చినప్పటికీ, లీగు నాయకుడైన జిన్నా గారు కాంగ్రెసువారి రాజీ మాటల నన్నింటిని చాలా మూర్ఖంగా త్రోసివేశారు. మొత్తంమీద లీగు నాయకులు మంచిబేరం ... పట్టుకున్నారు. ...

... లాభం ఉంటుందని ముస్లింలీగు నాయకులు ఆశపడుతున్నారు. హిందూ ముసల్మానుల సఖ్యత తిరిగి ఏర్పడవచ్చు. జిన్నాగారు ...

... 8 గంటల చర్చమాత్రం జరిగింది.

(2 వ పేజీ చూడుము)

ముప్పాళ్ల దొమ్మీకేసు

ముద్దాయిలు నిర్దోషులని తీర్పు

గుంటూరు, జూన్ 30 ముప్పాళ్ల గ్రామంలో ... ముద్దాయిలు నిర్దోషులని ...

హామీ యివ్వబడు
ఉత్తమ తరగతి వజ్రములు
కనీసపు ధరలు
బాపాలాల్ & కంపెనీ (స్థాపితము 1910)
(సరాసరి దిగుమతి చేయువారు)
రత్న బజారు, మద్రాసు.

గంటల పంచాంగం

పార్థివ సం॥ జ్యేష్ఠ బ॥ అష్టమి
1945 సం॥ జూలై 3 మంగళవారం
[illegible] 10-38 [illegible] 9-21 [illegible] వర్జ్యం [illegible] 10-12 మొ 11-41 వ.
బ॥ నవమి జూలై 4 బుధవారం
[illegible] 8-1 [illegible] 5-37 అశ్వ [illegible] 7-31 వర్జ్యం ప 3-43 మొ 5-17 వ.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ జ్యేష్ఠ బ॥ అష్టమి
మంగళవారము

సమష్టి మంత్రివర్గాలు

రాజప్రతినిధి సూచన ప్రకారము తాత్కాలిక కేంద్ర ప్రభుత్వ నిర్మాణమునకు సభ్యుల పట్టికను తయారుచేసి 6 వ తేదీనాటికి సమర్పించుటకుగాను కాంగ్రెసు కార్యవర్గము సమావేశమగుచున్నది. ఇపుడేర్పడనున్న తాత్కాలిక ప్రభుత్వము జయప్రదమై భావి రాజ్యాంగ నిర్మాణమునకు అనుకూల పరిస్థితులు కల్పించవలెనను మహోత్తమ ఆశయముతో తాము పేర్కొను పట్టిక కేవలము కాంగ్రెసు వారిదేగాక, జాతి, మత, కుల, కక్షలతో నిమిత్తములేక సమర్థులైన సర్వపక్షీయులను సూచింప కాంగ్రెసు కార్యవర్గము సిద్ధపడినట్లు తెలియుచున్నది. దేశములో ఉత్తమోత్తములైన పెద్దల పేర్లు సూచించెదమని కాంగ్రెసు నాయక ప్రముఖులు ప్రకటించియుండిరి. "నేనే రాజప్రతినిధినైతే నా కార్యవర్గ సభ్యులతో యావత్తు ప్రపంచము దిగ్భ్రమ చెందేలాగు చేస్తాను. అంతేకాక నా ఎన్నిక సర్వజనాంగీకారముకూడా పొందగలదు." అని గాంధిజీ ప్రకటించియుండెను. "కాంగ్రెసు జాతీయ సంస్థ. అది ఈనాడు ఆ స్వరూపమును విడనాడజాలదు. హిందూ, క్రైస్తవ, సిక్కు, ముస్లిం మొదలైన సమస్తవర్గములను మనస్సునందుంచుకొని సభ్యుల పేర్లను సూచించవలెను" అని రాష్ట్రపతి ఆజాద్ స్పష్టపరచెను.

అంతేకాక సిమ్లాసభా ప్రయత్నములను ఫలప్రద మొనర్చుటకు కూడ కాంగ్రెసు నాయకులు, తమ శాయశక్తులా ప్రయత్నించి 'సహకార' మొనర్చుటకు సిద్ధముగ నుండిరి. జవహర్‌లాలు మొదలగు నాయకుల ఉపన్యాసములు, పత్రికా ప్రసంగములు వ్యక్తము చేయుచున్నవి. వేవెలు పథకమును, సహృదయతతోనే పరిశీలించి నిర్వహించుటకు సిద్ధముగ నున్నారని కూడ వ్యక్తమగుచున్నది. "రాజప్రతినిధి మనస్సులో ఏమున్నదో తెలియదు. కాని, ఈ పథకము స్వాతంత్ర్యమునకు దారితీయునని నా అభిప్రాయము" అని గాంధిజీ తెలిపెను. క్రిప్సు సూచనలను 'ముందు తారీఖు వేసిన [illegible]' [illegible]. ఈ [illegible] ఇక కాంగ్రెసు సహాయ[illegible] రాజప్రతినిధి [illegible] [illegible] కనకాశము లేదు. [illegible] [illegible]

కాబట్టి కాంగ్రెసు [illegible] [illegible] [illegible], తాత్కాలిక [illegible] ప్రభుత్వములో [illegible] [illegible] [illegible] [illegible] దానిని [illegible] రాజప్రతినిధి

అమోదించునని ఆశించుచున్నాము.

కేంద్రమున తాత్కాలిక ప్రభుత్వ నిర్మాణముతోబాటు రాష్ట్రములందు కూడ మంత్రివర్గము లేర్పడవలసి యున్నది. కేంద్ర ప్రభుత్వమునవలె రాష్ట్ర ప్రభుత్వములుకూడ సమష్టి ప్రభుత్వములుగా నుండిన బాగుండునని రాజప్రతినిధి సూచించియుండెను. జాతీయ సమస్యాపరిష్కారమునకు సహాయపడిన తమకు సంపూర్ణ మెజారిటీగల రాష్ట్రములలోకూడ సమష్టి మంత్రివర్గము లేర్పరచుటకు అభ్యంతర ముండదని కాంగ్రెసు నాయకులు చెప్పి యుండిరి.

అయితే ఇప్పుడు కేంద్రమున ఏర్పడబోవు ప్రభుత్వము సమష్టి ప్రభుత్వము అయినప్పటికీ, ప్రధాన రాజకీయ పక్షములైన కాంగ్రెసు, ముస్లిమ్‌లీగులు ఒడంబడికకు రాలేమ కనుక, రాష్ట్రములలో ఉన్నట్లు ప్రభుత్వము శాసన సభకు బాధ్యత వహించదు కనుక, దాని సమష్టి స్వరూపమును ఎక్కువ రాజప్రతినిధి దిద్దగల స్థితిలో నున్నాడు. కాంగ్రెసు మొదలైన పక్షములు సమర్పించిన పేర్లను ఆయన ఆమోదించినా, ఆమోదించక పోయినా, నిర్ణయాధికార మతనిది.

కాని రాష్ట్రములలో పరిస్థితి వేరు. అక్కడ ప్రభుత్వము శాసన సభకు బాధ్యత వహించవలసి యున్నది. మంత్రివర్గమును ఏర్పాటుచేయు బాధ్యత మెజారిటీయుండి శాసనసభా విశ్వాసమును పొందిన పక్షమునకే యున్నది. కేంద్ర ప్రభుత్వము విషయమున ఒడంబడిక కుదురని ఈ పరిస్థితిలో, రాష్ట్రములలో సమష్టి మంత్రివర్గము లేర్పడుట ఎట్లు అన్నది ఆలోచనీయము. కేంద్రమున రాజప్రతినిధి సభ్యులను ప్రథమములో సూచించిన నామాయిషాను అనుసరించి ఎరుకొనవచ్చును. కాని రాష్ట్రములలో ఆపద్ధతిని గవర్నరు అమలు జరుప వీలులేదు కదా! అంతేకాక సమష్టి మంత్రివర్గము లేర్పడని పక్షములో, మంత్రివర్గములు కూడదని చెప్పుటకు అతని కధికారము లేదు. సంపూర్ణమైన మెజారిటీగల (మెజరు పార్టీ మాత్రమేకాదు) పక్షనాయకునికే మంత్రివర్గము నేర్పరచే అధికారమున్నది. కాబట్టి ఒడంబడిక కుదరని పక్షములో, సమష్టి మంత్రివర్గము లుండవలెనను పట్టింపుకూడదు. అది చెల్లదు. రాష్ట్రములో ఏ కొద్దిగనో పలుకుబడియున్న పక్షములున్న సమష్టి మంత్రివర్గములుకోరవచ్చునుగాని, పలుకుబడి ఏమియులేక జీవచ్ఛవములైయుండి, శాసనసభలో ఒకరిద్దరు సభ్యులున్నంతమాత్రమున వారిని చేరతీయవలెననుట సబబుకాదు.

జర్మనీ ఆక్రమణ

మిత్రరాజ్యాలమధ్య ఒడంబడిక

పారిస్, జూన్ 30. జర్మనీలో మిత్రరాజ్యాలు ఆక్రమించుకొన్న ప్రదేశాలలో ఎక్కడ ఏ [illegible] సేనలుండాలో అన్న విషయంలో సోవియట్ రష్యాతో ఒడంబడిక కుదిరింది. జూలై 1 [illegible] [illegible] సేనలుం[illegible] ప్రాంతాలలో అవసరమైన ఏర్పాట్లు [illegible].

[illegible], రష్యాకు [illegible] ప్రాంతాలలో ఉన్న [illegible], [illegible] సేన [illegible] ప్రాంతాలనుంచి [illegible], [illegible] సేనలు [illegible] ప్రాంతాలను [illegible] [illegible] 1 [illegible] [illegible]

కీ॥ శే॥ ముట్నూరి కృష్ణారావుగారు

మద్రాసులో సానుభూతిసభ

మదరాసు, జూలయి 2. ఆంధ్రవిజ్ఞాన సమితియందు నిన్న సాయంకాలం శ్రీ పి.వి. గిరి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో ముట్నూరి కృష్ణారావుగారి మరణమునకు విచారం తెల్పుచు, వారికుటుంబానికి సానుభూతి తెల్పుచు తీర్మానించబడెను.

దామెర్ల వెంకట్రావుగారు ప్రసంగించుచు, కృష్ణారావుగారు తమ సంపాదకీయాలలో భావమును చిత్రించేవారనియు, వారి సంపాదకీయా లన్నీ ఒక వాల్యూముగా ముద్రించి ఉంచుకోదగ్గవని సూచించిరి, స్వామి నారాయణానందగారు, కృష్ణారావుగారి జీవితసంగ్రహం తెల్పుచు సర్ ఆర్. వెంకటరత్నం గారి శిష్యులనుండి, వారిమితం గుంపులో కృష్ణారావుగా రుండిరనియు, తాము తత్వానందస్వామి, కె. టి. రమారావుగారు (విమలానందస్వామి) వేరొక గుంపుగా నుండి చివరకు నల్గురు సన్యాసం పుచ్చుకొంటిమనియు తెలిపిరి. 1906 నుండి స్వదేశీఉద్యమంలో పనిచేసి, సబ్బుల ఫ్యాక్టరీ పెట్టిరనియు, బి. పి. పాలుదత్యం వారికలవడిందనియు చెప్పిరి. కృష్ణారావుగారి భార్య పురాణాలు కావ్యాలు చదువుకొన్నది. ఆ గృహం విజ్ఞానవంతంగా నుండడానికి ఆమె ఎంతో తోడ్పడిందని చెప్పిరి.

శ్రీ గిడుగు సీతాపతిగారు, కృష్ణారావుగారి వేషంలోను ప్రాణంలోను ఒక ప్రత్యేకత గలదనిరి. గ్రాంథిక గ్రామ్యభాషా వివాదంలో తమ తండ్రిగారికి కృష్ణారావుగారు చెప్పిన జవాబేమంటే "గ్రామ్యం అనుసరణ యోగ్యం" అనే విషయంలో వాదించి మీరో (గి. రా. పంతులుగారితో) గెలువలేము. కాని గ్రాంథికశైలిలో అందంవుంది కనుక, కళ తీసుకొని దాన్ని అనుసరించనివ్వండి" అని. కృష్ణారావుగారి కళాప్రియత్వం భాషలోనేగాక ఆచారవ్యవహారా లన్నింట చూపిరనిరి.

కాసా సుబ్బారావుగారు, జెయిలో కృష్ణారావుగారికి లాంబాగో వచ్చినపుడు చికిత్సచేసి వారి పరిచయం కలిగించు కొంటిమనిరి. అన్ని విషయాల గూర్చి బాగా విసుగు లేకుండా మాట్లాడగలరు. వారి వ్యాసాలలో మాటలు చెక్కేవారు. తరుచు వ్రాయడంవల్ల పరిపూర్ణతపొందిరి. వారి జీవితంవల్ల సుగుణాలు జర్నలిస్టులు ధనస్వాములపై నాధారపడకుండా, వారపత్రికద్వారానే దేశసేవచేయుచున్న ధైర్యంకలుగుచున్నది. వారపత్రికలు కూడా మంచిపలుకుబడి గల్గి ప్రచారం కల్గియుండగలవు. అడ్వర్టైజుమెంట్లు అక్కరలేదు అన్నారు. గనపత్రికలు నడిపించేవారు అడ్వర్టయిజుమెంటులవల్ల ధనికులై వ్రాయగల వారందరి వ్యాసాలు కొనితెచ్చి, పత్రికాఫీసులలో సమర్థులయినవారు లేకుండానే నడిపించి, ధనంచేయగల్గుచున్నారు. అట్లా నిరసింపబడు సమర్థులగు వ్రాతగాండ్రు వారపత్రికలు స్వయంగా పెట్టుకొని సేవచేయవచ్చునని కృష్ణారావుగారి జీవితం గాన బోధించుచున్నది. సరసమైన వ్రాతగా నుంటే దినపత్రికకన్న వారపత్రికే ఎక్కువసేవ చేయగలదని రుజువయింది. ఇంగ్లాండులో న్యూ స్టేట్సుమను అందు చేసిన అట్టి పేరు ప్రఖ్యాతులు కల్గియున్నది. కృష్ణాపత్రిక చేసిన సేవ యింకే యితర దినపత్రిక గూడ ఆంధ్రదేశానికి చేయలేదు, అని సుబ్బారావుగారు తెలిపిరి.

కాపెనీకుగా గుపన్యసించుచు, కృష్ణారావుగారి వంటివారు మదరాసులో చనిపోయినపుడు అంత్యక్రియలకు శ్రీ శంభుప్రసాదు మరి ఏమున్నరేమింది చెంతలేకుండుట, కడు శోచనీయమనిరి. కృష్ణాపత్రిక ఆంధ్రదేశం భాషలలో మార్పుతెచ్చి, ఆంధ్ర జాతీయతాభివృద్ధికి తోడ్పడింది. అదంతా కృష్ణారావుగారి ప్రజ్ఞే. బంగిరు త్రిమూర్తులలో కో. హనుమంతరావుగారు విద్యాస్ఫూర్తికి, కృష్ణారావుగారు కళావ్యాప్తికి, డా॥ పట్టాభిగారు పరిశ్రమాభివృద్ధికి పాటుబడిరి. కృష్ణారావుగారి సంపాదకీయాల కొరకే వారి పత్రిక ప్రశంసింపబడేది. వారు వేదాంతులు. ఎన్నికష్టాలువచ్చినా ధైర్యంగా భరించిరని తెలిపిరి.

అధ్యక్షులు సభను ముగించుచు, కృష్ణారావుగారివలె సేవచేయుచు, వారిలాగనే మన జీవితాలు ముగించగల్గితే యనముంటా స్మరులమే నని. గుణశీలంతా వారి జీవిత విధానాన్ని మనసరించి వారిని గౌరవించాలనిరి.

పెదకళ్లేపల్లి

పెదకళ్లేపల్లి సర్వేశ్వరసేవాసమితి 28 వ [illegible] [illegible]కృష్ణారావుగారి అధ్యక్షతను [illegible] [illegible] కృష్ణారావుగారికి [illegible] [illegible] [illegible] [illegible]

పండిట్ నెహ్రూగోష్ఠి

(1-వ పేజీ తరువాయి)

[illegible] [illegible] [illegible]. ఆహ్వానం వచ్చినట్లయితే సూత్రం చెప్పక [illegible] కలుసుకుంటాను."

గత చరిత్రను స్మరిస్తూ నెహ్రూ ఇలా అన్నాడు:

"ప్రస్తుత సంఘటనలను తలుచుకుంటే 11 సంవత్సరాలక్రితం జరిగినచరిత్ర జ్ఞాపకం వస్తున్నది. ఇంచుమించు ఇదేవిధమైన పనిమీద 14 సంవత్సరాలక్రితం నేను సిమ్లా రావలసివచ్చింది. రెండవ రౌండ్ టేబిల్ సమావేశంలో కాంగ్రెస్ ప్రాతినిధ్యంవిషయమై సంప్రతించడానికి అప్పటి వైస్రాయి లార్డు విల్లింగ్టన్‌ను నేను చూడడం సంభవించింది. బొంబాయినుంచి ఇంగ్లండుకు ప్రయాణమవుతున్న ఆఖరుఓడను అందుకోడానికి మహాత్మని సిమ్లానుంచి ప్రత్యేక రైలుబండిలో పంపవలసివచ్చింది. రౌండ్ టేబిల్ సమావేశంలో కాంగ్రెసు పాల్గొన వచ్చునని వర్కింగ్ కమిటీ నిర్ణయించేసరికే సిమ్లానుంచి బొంబాయికి వెళ్లే ఆఖరు రైలు ప్రయాణమై వెళ్లిపోయిన కారణం చేత ప్రత్యేక రైలును ఏర్పాటు చేయవలసి వచ్చింది."

ఖైదీల విడుదల ప్రశ్న

ప్రభుత్వంతో రాయబారాలు ప్రారంభించక పూర్వమే రాజకీయ ఖైదీలందరినీ విడుదల చేయవలసిందని కాంగ్రెస్ కోరివుండవలసింది కదా అని ప్రశ్నించబడగా పండిట్ నెహ్రూ ఇలా తెలియజేశాడు: "తన అనుచరులలో ఏ ఒక్కరు జైలులో వున్నప్పటికీ కాంగ్రెస్ ప్రతినిధులు ప్రభుత్వ నిర్వహణంలో పాల్గొనజాల రన్నది స్పష్టంగా తెలుస్తున్న విషయమే. రాజకీయ ఖైదీలు అంటే దౌర్జన్యంతో సంబంధం వున్నవారు, తదితరులుకూడా అని నా ఉద్దేశం. బహుకొద్దిమంది విషయాన్ని గురించి మాత్రం ప్రత్యేకించి పరిశీలించవలసివుంటుంది!!

జయప్రకాశ్ విషయం

జయప్రకాశ్ నారాయణగారి విషయంలో మీ అభిప్రాయమేమిటని ప్రశ్నించగా జవహర్‌లాల్ నెహ్రూ ఇలా తెలియజేశాడు.

"వ్యక్తులవిషయమై నేనేమీచెప్పలేను. కాని, జయప్రకాశ్ నారాయణగారిని విడుదలచేయడం అవసరమనే నా అభిమతం."

సిమ్లా సమావేశ వైఖరి

సిమ్లా సమావేశ సభను గురించి వేసిన ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి నెహ్రూ నిరాకరించాడు. సిమ్లా సమావేశాన్ని గురించి అధికార పూర్వంగా అభిప్రాయం ఇవ్వగలవాడు కాంగ్రెస్ అధ్యక్షుడే. అందువల్ల ఆ విషయాన్ని గురించి ఏ ప్రశ్నలైనా రాష్ట్రపతినిమాత్రమే అడగాలన్నారు.

ఖైదీలు: వారి కుటుంబాలు

మరొక ప్రశ్నకు సమాధానం ఇస్తూ, ఇప్పటికీ కారాగారబద్ధులైవున్న కాంగ్రెస్ వారిని గురించీ, ఆ కాంగ్రెస్ వారిపై ఆధారపడి నానాబాధలు పడుతున్న కుటుంబాలనుగురించీ తాను నిరంతరం ఆలోచిస్తున్నట్లు పండిట్ నెహ్రూ తెలియజేశాడు. గత మూడుసంవత్సరాలలో ప్రభుత్వం తుపాకులతో కాల్చి చంపిన వారిని గురించికూడా తాను నిరంతరం ఆలోచిస్తున్నట్లు జవహర్‌లాల్ నెహ్రూ తెలియజేస్తు ఇలాఅన్నాడు: "ఆష్టిలో ఒక ఆంగ్లమహిళ వున్నది. ప్రభుత్వానికి దిక్కులేకుండా పారిపోయిన కొందరిపిటుంబాలకు సహాయం చేసినందుకే కారణంపై ఆమెను ప్రభుత్వం ఒకసంవత్సరం క్రిందట జైలుకు బంధించింది. ప్రభుత్వానికివెరిగకుండా పారిపోయినవారి కుటుంబాలకు సహాయపడడము ప్రభుత్వంవారి దృష్టిలో పారిపోయిన వారికి సహాయపడడమే నన్న మాట!"

అంతర్జాతీయ పరిస్థితి

ఏమను అధ్యంలో అభిమాన విషయమైన అంతర్జాతీయ పరిస్థితి గురించి జవహర్‌లాల్ నెహ్రూ తన అభిప్రాయాలను ఇలా తెలియజేశాడు "గత మహాసంగ్రామం అంతమైనప్పుడు, అనేక మార్పులు సంభవించినవి. ఈ మహాసంగ్రామానంతరం, యుద్ధంగా యూరపు, ఆసియా ఖండాలలో యిటీవల ఎంతో మార్పులు వచ్చి తీరినవి. యూరప్ సంధ యుద్ధ సమాప్తంలోనే, ఆసియాఖండం లో అనేకసమస్యలు ఇప్పటికీ ఏర్పడినవి. గత యుద్ధానంతరం భారత జాతీయోద్యమం బాగా విజృంభించింది. అంతకు పూర్వం నాయకులు కేవలం కాగితాలపైన తీర్మానాలను చేసి తృప్తిపడేవారు. మన జాతీయోద్యమ విజృంభణ విధానాన్ని బట్టి, ఈ యుద్ధానంతరం ఫలితాలు ఏవిధంగా వుండేది ఊహించవచ్చు. [illegible] మన జాతీయోద్యమం అత్యంత శక్తివంతం గానున్నది. [illegible] [illegible]

ఆంధ్ర విశ్వవిద్యాలయ పరీక్షాఫలితాలు

విద్యాశాఖవారు 1945 ఏప్రిల్‌లో జరిగిన సంస్కృత ఎంట్రెన్సు ఎగ్జామినేషను ఫలితాల ప్రావిజనల్ జాబితా యీ దిగువ ప్రచురించడమైనది. కృతార్థులు విద్యాప్రవీణ, శిరోభాషాప్రవీణ పరీక్షలకు అర్హులు. రెండుకంటెకు అర్హులైనవారి సంఖ్యలు రెండు చెప్పి కలిపినదిగ కలవు: ఒకేవిద్యార్థి అనేకశాఖలకు చదువ యోగ్యుడైనపుడు అతనిసంఖ్య ఆయాశాఖలక్రింద చేర్చబడినది.

విద్యాప్రవీణ

సాహిత్య:—5 6 7 16 19 20 26 32 37 38 41 42 43 44 45 46 47 48 50 53 57 58 59 60 61 63 64 65 66 68 69 70 73 74 75 80 81 82 87.

వ్యాకరణ:—1 2 25 26 27 30 31 32 34 43 50 A 64 66 81 82.

ఆయుర్వేద:—70 71 81.

భాషాప్రవీణ

తెలుగు:—4 6 7 9 10 12 13 14 16 18 19 20 21 23 28 33 34 37 38 39 40 41 44 45 46 48 50 53 54 55 57 58 59 60 61 63 64 66 68 69 70 73 71 75 77 78 81 82 85 87.

హిందీ:—86.

అఖిలభారత విద్యార్థికాంగ్రెస్

న్యూఢిల్లీ, జూలై 1. అఖిలభారత విద్యార్థికాంగ్రెస్ కార్యవర్గం సెప్టెంబరులో జరుగనున్న ప్రపంచ విద్యార్థి ఫెడరేషను సమావేశానికి రాయబారాన్ని పంపడం గురించి చర్చించినారు. కమ్యూనిస్టు స్టూడెంట్ ఫెడరేషన్ తరఫున ఒక్కో ప్రతినిధి [illegible]లో చేర్చి తమ ప్రతినిధులను పంపుటకు నిరాకరించిరి. వివిధ విద్యార్థుల ప్రతినిధిసంస్థ స్టూడెంట్సు కాంగ్రెస్ అని, తమకు ప్రత్యేకం ఆహ్వానంరాలేదని, అయినా ప్రత్యేకంగా తమ తరఫున ప్రతినిధులను పంపడం గురించి తరువాత ఆలోచిస్తామని కార్యవర్గం తీర్మానంచేసింది.

గ్రామ దేశాన్ని మంకో సంగ్రహించడం ఎలా అనే సమస్యను కాంగ్రెసు త్వరలో ఎదుర్కొనవలసివస్తుంది."

కాశ్మీరంలో విశ్రాంతి

ఢిల్లీలో ఒక పత్రికాప్రతినిధి వేసిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ, కాశ్మీరంలో పల్లె ఒక పట్టం గోజుల వుండాలని తాను కుతూహలపడుతున్నట్లు నెహ్రూ తెలియజేశాడు.

ఆశాభావం

(1-వ పేజీ తరువాయి),

ఎదురు చెప్పని శిరుపారిచే వేవెలు ఈ అంత్యపట్టికలో చేర్చును. ముస్లింలీగు, పిన ప్రాతినిధ్యము, అసమ్మతిని ప్రకటించి వేవెల్‌తో సహకారము చేయ సిద్ధం కావచ్చును. అయినా జిన్నా చేయవలసిందేమీలేదు. ఆయన సహకారం చేసినా చేయకపోయినా, అడ్డురాకుండా ఉంటమే. ఆరీతిని ఆయనా అంగీకరించినట్లు కనపడుతుంది.

జిన్నాగారు ఇంకా అదిరించి కొంచెం ఏమో సంపాదించాలని ప్రయత్నం చేస్తున్నట్లు నిన్నటి ఆయన పత్రికాప్రకటనలవల్ల స్పష్టం, లభ్యమౌతుంది. ఏకో విధంగా ఇప్పుడే పాకిస్తాన్ సూత్రాన్ని అంగీకరించేలా చేయాలని ప్రయత్నం చేస్తూవున్నారు. కాని కాంగ్రెసు అనుసరిస్తున్న సమాధానధోరణివల్ల వేవెల్‌కూడా జిన్నాకు ఏవిధంగానూ సహాయపడలేకుండా ఉన్నారు.

జాతీయ ప్రగమనశక్తుల ప్రజ్వలనము ప్రతిఘటించడానికి కాంగ్రెస్ నిశ్చయించుకున్నది. వేవెల్ విధ్వంసగారి కాంగ్రెస్ విధికారు జిన్నాగారి మొండిపట్టును సకలింప చేయుటం అని ధ్వనం బాగా ప్రబలింది. జాతీయ శక్తులు కాంగ్రెస్ కొత్త విధానంవల్ల బలపడగలవు. జాతీయవాదులందరూ కాంగ్రెస్ ధోరణిని హర్షించినారు.

దేశమును నేడు ఎదుర్కొన్న విషమ సమస్యలనుపరిష్కారంచేయడానికి మేము సిద్ధంగా ఉన్నాము అందుకు ఎవరితో అయినా పూర్తిగా సహకారం చేస్తాము. అని కాంగ్రెస్ ప్రముఖులు స్పష్టంచేసినారు. వేవెల్‌కూడా ఆ సహకారాన్ని నిరాకరింపలేకుండా ఉన్నాడు. ఆయనా అదే ధోరణిని అవలంబించవలసి వచ్చింది. అందుచేతనే అంతిమ ఫలితం గురించి కాంగ్రెసు మహాసభలో ఆశ కన్పిస్తూ ఉంది.

కాంగ్రెసు ప్రవర్తనా ధోరణం విషయమై కాంగ్రెసు అధ్యక్షులు ఎవ్వరూ శ్రద్ధవహించుకొనదని [illegible] ఉన్నట్లు [illegible] ఉంది. పంచ రాష్ట్రాలలోని రెండు కాంగ్రెసు పార్టీలను కలిపివేయడానికి అప్పుడే [illegible] బలహాన ఇచ్చినారు. పంజాబులోనూ కాంగ్రెసు బలపడగడానికి ప్రయత్నాలు జరుగుతూ ఉన్నవి. ఈ విషయంలో [illegible] రంగాగారు [illegible] [illegible] [illegible] [illegible]

సక్రమ శిక్షణ

(1 వ పేజీ తరువాయి)

ప్రజలు సంశిక్షణ కుదుపు అగసునరు అయిన కార్య నిర్వాహణలు జరుగవలసు కొంతమందిలో ఏ లోపమూ లేదు. సరిగా పని చేయకములోనే లోపముగా ఉంది.

మహాత్మా గాంధీ మౌలానా అబుల్ కలాం ఆజాదు వంటి మహా మహిమాన్వితులు మన అదృష్ట వశమువల్ల మనకు నాయకులు అయినారు. కాని నాయకులు ప్రత్యేకముగా ఏమీ చేయజాలరు. మన గమ్యమగు అయిన స్వాతంత్ర్యము మనము పొందవల్లు నాగి అంతట వారు చేయలేరు. అఖండిత ప్రజాశక్తివల్లనే అది సాధ్యము అవుతుంది. నాయకులకు కట్టుబెట్టమ యువశక్తితో ప్రజలు అనుసరించేట్లయితేనే వారు మనకు స్వాతంత్ర్యము సంపాదించ కలుగుతారు. అనుచరులు యోగ్యులయి కట్టుదిట్టముగా ఉండేట్లయితే మహాత్మా గాంధీజీ మౌలానా ఆజాద్‌కన్నా తక్కువ నాయకులు మన గమ్యమయిన స్వాతంత్ర్యము సంపాదించగలరు.

ప్రజలందరూ క్రమశిక్షణ పొందవలెను. ఏనాయకుడు వచ్చినా జనులు పంక్తోపరండములుగా పూనుతారు. రైలుబండిలోనుంచి దిగనీయకుండా నొక్కివేస్తారు. ఇతర పెట్టెలలోనుంచి దిగే ప్రయాణీకులకునూ ఎక్కే ప్రయాణీకులకున్నూ నానా ఇబ్బంది కలగజేస్తారు. ఇది ఒకచోటకాదు. అన్నిచోట్లా ఇట్లా గేఉంది. స్వాతంత్ర్యము కావలెననేట్లయితే క్రమశిక్షణతో మీరు ఉండవలెను. ఈవిధముగా ప్రవర్తించరాదు. మూడు సంవత్సరాల క్రిందట నేను పశ్చిమోత్తర రాష్ట్రములలో సంచారము చేసినాను. అక్కడ ప్రజలందరూ క్రమశిక్షణము పొందిన సోల్జర్లమాదిరిగా ప్రవర్తించినారు వారందరూ పఠానులు. అదేవిధముగా మన దేశములో ప్రజలందరూ ప్రవర్తించవలెను. అటువంటి శిక్షణను అందరూ అలవర్చుకొనవలెను.

నాయకుల పాదాలమీద ప్రజలు పడుటము నాకిష్టములేదు. ఇదొక దురలవాటు. ఇది (దాస్య) బానిసత్వచిహ్నము. ఈ అలవాటును పోగొట్టవలెను.

నేను పన్నెండు సంవత్సరాలనాడు కొంచెమించుమించు ఇదేమాదిరి పనిమీద సిమ్లా వచ్చినాను. ఇప్పుడు రాష్ట్రపతి మౌలానా ఆజాద్ పిలిపించినందువల్ల వచ్చినాను. సిమ్లా సమావేశములో ఏమయిందో నాకు తెలియదు. కాంగ్రెసు వారు ఇక్కడికి తమాషా కోసము రాలేదని ప్రజలు గ్రహించవలెను. ప్రస్తుతపు చిక్కులలో నుంచి బయటపడడానికి ఏమయినా దారి ఉంటేమోనని ఇక్కడికి వచ్చినాము.

అనేక ఇతర దేశాలవలెనే హిందూదేశమున్నూ అంతర్జాతీయ విషయాలలో శ్రద్ధ తీసుకొంటున్నది సంతోషము. యూరపు ఖండములోనూ ఆసియా ఖండములోనూ అనేక దేశాలవలెనే భారతదేశమున్నూ అనేక క్లిష్టసమస్యలలో తేలుచున్నది. హిందూదేశము దాని సమస్యలను దాని ఇష్టమువచ్చినపద్ధతిలో అది పరిష్కారము చేసుకోవలెను. కిందటి యుద్ధమునుంచి రష్యాలోనూ, ఇంకా ఇతర దేశాలలోనూ విప్లవాలు బయలుదేరినవి. ఈ యుద్ధము పూర్వపు యుద్ధము కన్నా పెద్దసమస్యలను కలగజేసింది. ఇప్పటికేవ్యక్తమైన మహా జటిలమయిన సమస్యలు బయలుదేరినవి. దూర ప్రాచ్య యుద్ధము అయిపోవటముతో ఇంకా జటిలమయిన సమస్యలు ఆసియా ఖండములో బయలుదేరుతవి. ఈనాటి యుద్ధమువల్ల ఈ ప్రపంచములో రష్యా అమెరికాలు మహా బలవంతము లయిన దేశాలని తేలిపోయింది. ఇది చాలా ముఖ్యమయినది. ఈ రెండు దేశాలున్నూ ప్రపంచములో ఇకముందు జరగబోయే ఘటనలకు అన్నిటికి హేతుభూతములు అవుతవి.

హిందూ దేశములో ఉన్న మనము మన దేశ స్వాతంత్ర్యములో తృప్తిపడి ఉండడానికి వీలులేదు. ప్రపంచములో సమస్త సమస్యలతోనూ సంబంధము ఉండే స్వాతంత్ర్యము మనకు ఉండవలెను. కిందటి యుద్ధములో కాగితాలమీద తీర్మానాలు చేస్తూ ఆయా అధికారాలను గురించి ఆలోచిస్తూ కూర్చున్నాము. కిందటి పాతిక సంవత్సరములలోనూ అనేక మార్పులను మన జాతీయోద్యమములో చూచినాము. కాంగ్రెసు విప్లవ కార్యక్రమముతో బయలుదేరి ప్రభావ దృక్పథాన్ని మార్చివేసింది. మన సమస్యలను మన జాతీయ దృష్టితో ఆలోచించటమే కాకుండా అంతర్జాతీయ దృష్టితో ఆలోచించవలెనని కాంగ్రెసు మనకు నేర్పింది. అంతేకాదు. మన జాతీయ స్వాతంత్ర్యానికి శక్తిసామర్థ్యాలను ఇచ్చింది. ప్రస్తుత పోరాటాన్ని సాగించింది. జాతీయ జాగృతి వచ్చింది. ఇప్పుడు మనకు కావలసినది క్రమశిక్షణతో ఒకటిగా స్వాతంత్ర్యము కాపాడే [illegible].

శ్రీరంగా కాశ్మీర ప్రయాణం

[illegible] 1 [illegible] నాడు [illegible] కాశ్మీరు పర్యటన [illegible] [illegible] [illegible] యన్. జి. రంగాగారు నేడు [illegible] ప్రయాణం [illegible].

సిమ్లా సభ సమీక్ష

[1-వ పేజీ తరువాయి]

[illegible] తానే ఏ హి స్థానని వహించగా [illegible]. [illegible] లేచిపోవుటకు ఎవరికీ [illegible] లేకుండా చేశాడు.

[illegible] [illegible] చూచి [illegible] కాంగ్రెసుకు [illegible]. ఇప్పుడు వేవెలు [illegible] కేవలం తాత్కాలిక విధానమే గనుక, ఏవే లోపములు దానిలో ఉన్నప్పటికీ వేవెలు పథకమును ఎట్లాగైనా స్వీకరించుటకు కాంగ్రెసు నిశ్చయించింది.

హిందువులకే అన్యాయం జరుగుతోంది

వైస్రాయి కార్యవర్గంలో హిందువులు ముసల్మానులకు సమ ఉజ్జీ ఉండవలెనని వేవెలు నిర్ణయించాడు. తదితర అల్పసంఖ్యాకసంఘములకు నూటికి 20 వంతు స్థానములను మాత్రమే యిస్తానని వైస్రాయి ఎప్పుడూ చెప్పియుండలేదు. కనుక, 1. షెడ్యూల్డు తరగతులవారికి, 2. సిక్కులకు, 3. పార్శీలకు, 4. భారతీయ క్రైస్తవులకు, 5. యూరోపియనులకు లేదా ఆంగ్లో - యిండియనులకు. ఒక్కొక్కస్థానము చొప్పున అయిదు స్థానముల నిచ్చుటకు నిర్ణయించాడు. అధికంగా అల్పసంఖ్యాక సంఘములన్నింటిని తృప్తిపరచగలడు. వేవెలుపథకంలో బాగా నష్టపడేవారు హిందువులే. దేశం జనాభాలో వారు మువ్వాతికవంతు మంది ఉన్నారు. కాని, వైస్రాయి కార్యవర్గంలో వారికి మూడో వంతు ప్రాతినిధ్యం మాత్రమే యివ్వబడుచున్నది.

జూలై 14 తేదీకి పూర్వమే వైస్రాయి కార్యవర్గపట్టిక తయారవుతుంది. నాయకులతో కొంత ఇష్టాగోష్ఠి జరిపి సంప్రతించినపిమ్మట వేవెలు ప్రభువు నికరమైన జాబితా తయారు చేస్తాడు. వైస్రాయి చేసిన నిర్ణయమును జిన్నాగారు (ముస్లింలీగు వర్కింగు కమిటీ తరఫున) అంగీకరిస్తే అంగీకరిస్తారు. లేకపోతే నిరాకరిస్తారు. కాంగ్రెసుమాత్రం తప్పక అంగీకరిస్తుంది.

జూలై 14 తేదీని వైస్రాయి లాంఛనంగా జాబితాలోని పేర్లను వెల్లడిస్తాడు. వైస్రాయి కొత్త కార్యవర్గం తప్పకుండా ఏర్పడుతుంది. లీగువారు ఆమోదించినా సరే, ఆమోదించక పోయినాసరే కొత్త కార్యవర్గం తప్పకుండా ఏర్పడుతుంది.

రాష్ట్రాలలో మంత్రివర్గములు

వైస్రాయి కార్యవర్గం ఏర్పడగానే తదనంతరంగా రాష్ట్రాలలో కూడా మంత్రివర్గములు ఏర్పడాలి. అయితే కొత్త ఎన్నికలు ఇప్పుడు జరుగుతాయా ఎన్నికలు జరిగేవరకు ఇది నిలిచియుండ బడుతుందా? ఇప్పుడే కార్యవర్గ నిర్మాణంలో ముస్లిం లీగు పాల్గొంటే, హిందూ మహాసభవారున్నూ ఎలక్షను ఆశలు పెట్టుకొన్నారు. ఇప్పటి కాంగ్రెసువారు ఎన్నికలు జరుపవలెనని [illegible] యీ ఆశలకు ఇంకా ఎన్నికలు జరిపితే అప్పుడు కొంత [illegible] ఉండాలి. కనుక యిప్పుడు ఎన్నికలు జరుపవు.

1. మద్రాసు, 2. బొంబాయి, 3. సంయుక్తరాష్ట్రాలు, 4. బీహారు, 5. ఒరిస్సా, 6. మధ్యపరగణాలు, 7. మధ్యప్రదేశ [illegible] లో [illegible] కాంగ్రెసు పార్టీకి అధిక ప్రాబల్యం ఉంది. బెంగాలు రాష్ట్రంలో ముస్లింలీగు నిర్మాణంలో కాంగ్రెసు హిందూమహాసభల సంకీర్ణ మంత్రివర్గ ఏర్పాటు [illegible] చేయగలరు. కేంద్రశాసనసభకు సభ ఎన్నికలు కూడా జరుగుతాయని కొందరనుకొంటున్నారు.

ముస్లింలీగు కేంద్ర కార్యవర్గంలో పాల్గొనకపోతే? గవర్నరులు నెలమాత్రం [illegible] మంత్రివర్గం ఏర్పడుతుంది. సిమ్లాలో జరిగిన చర్చల యందు లీగు కాలా [illegible] కనపరచినందుకు ఇప్పుడు జరుగుతున్న [illegible] బట్టి [illegible] తేటతెల్లం అయినది. ఆయా [illegible] పట్టికలు [illegible] [illegible].

బెల్జియంరాజు పదవీ విసర్జన

కొద్దిరోజులలో ప్రకటన

లండన్, జూలై 1. బెల్జియం రాజు లియోపోల్డు తన పదవిని విసర్జించి, రాజ్యాధికారమును [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

రోమ్, జూలై 1. సింహాసనాన్ని విడిచిపెట్టవలసినదిగా [illegible] రాజుకు [illegible] [illegible] [illegible] సహాయం తిరుగుచేయుటకు [illegible] [illegible] ఇంకా నిర్ణయించలేదు. కొన్ని పట్టణాల్లో [illegible] [illegible] జరుగుతున్నవని [illegible] వారి [illegible].

అమ్మకము

మార్షల్ కంపెనీవారి 16-14, H.-P. పోర్టబుల్ బాయిలరు స్టీము యింజనుతో సహా కంప్లీటు సెట్టు మంచి కండిషన్‌లో వున్నది విక్రయించ బడును. కావలసినవారు ఈక్రింది అడ్రసుకు వ్రాసి వివరములు తెలుసుకోవలెను.

కొండపల్లి బ్రహ్మానంద రెడ్డిగారు, రైసు మిల్సు ఓనరు, గుడివాడ. (కృ॥జి॥)

కావలెను

బిడ్డలకు, జబ్బుపడినవారికి పనికివచ్చు పేరొందిన మా యిండియన్ బ్రాండ్ "సాధన-ఫుడ్" అమ్ముటకు ఏజంట్లు, స్టాకిస్టులు కావలెను.

J. SMITH & CO,
Ayurvedic Chemists,
Dacca (Bengal)

ఉచితము!

1945-46 క్యాలండర్

మరియు 1945 ఇండియన్ పెన్ మోడల్, హిందర్గు న్యూగోల్డు ఆభరణముల చిత్రమైన క్యాటలాగుసహా ఉచితము. 4 ఫాన్సీగాజులు, బొంబాయి ఫ్యాషన్ రెండు ఉంగరములు, ఒక జత చెవుల రింగులు. ఒక లాకెట్టు. యీ విజ్ఞాపనను చదివి వ్రాసినవారికి పంపబడును.

KHARKHANA NAYA SONA,
Anarkali (A. M.) LAHORE.
4 (2-57)

Tel Jothi
జ్యోతి సన్‌బ్రైట్ వజ్రములు
REGD
ధర వివరములకు:-
[illegible]

గృహరక్షణమును బలపరచుట

వారి భవిష్యత్తును భద్రపరచుడు

[illegible]

హార్లిక్స్



[illegible]

Copyright Horlicks Ltd

రాష్ట్ర వార్తలు

వానపాములు

వానపాముల యస్. ఆర్. ఆర్. మిడిల్ స్కూలును హైస్కూలుగా వృద్ధిచేసినారు. ఈసంవత్సరం 4వ ఫారం ప్రారంభిస్తారు.

కంచికచర్ల

గత 21 న ఆజాద్ గ్రంథాలయ వార్షికోత్సవము శ్రీ కోగంటి గోపాలకృష్ణయ్యగారి అధ్యక్షతను జరిగింది. ప్రజాసేవకుడు గ్రంథాలయ వ్యాపకుడు అయినశ్రీ కోనేపి వీరయ్య అకాల మరణమునకు సంతాపము వెల్లడించిరి.

నందిగామ

గత 24 న తాలూకా కిసాన్ కాంగ్రెస్ సర్వసభ్య సమావేశము, శ్రీ చింతమనేని శివలింగయ్యగారి అధ్యక్షతను తాలూకా కిసాన్ కాంగ్రెసు కార్యాలయములో జరిగెను. నూతన సంవత్సరమునకు కార్యవర్గమును ఎన్నుకున్నారు.

నెప్పల్లె

గత 24 వ తేదీన లాలా లజపతిరాయ గ్రంథాలయ ద్వితీయ వార్షికోత్సవము జరిగెను. ఊరేగింపు, బహిరంగసభ, చిత్రవేషధారణములతో ఉత్సవము జరిగెను.

ఉప్పరపల్లి

శ్రీ పద్మపాలయ గౌతమ విద్యాదాన సభ మాధ్యమిక పాఠశాల ప్రారంభోత్సవము ఉప్పరపల్లిలో 14 న జిల్లా విద్యాశాఖాధికారి, శ్రీ నారాయణ రెడ్డిగారిచే జరుపబడెను.

గుడ్లవల్లేరు

గుడ్లవల్లేరులో గత 22 వ తేదీన గొడ్డ కాటి కుర్రవాడొకడు నీళ్లు చేదుతూ జారి నూతిలో పడ్డాడు. ఆకుర్రవానిని రక్షించుటానికని 40 ఏళ్ల ముసలివాడు ఆ నూతిలో దూకెను. ఇద్దరూ పైకి రాలేక చనిపోయారు.

కొత్తపేట

వినయాశ్రమంలో శిక్షితులైన శ్రీ వనమాల వెంకట సుబ్బయ్యగారు పరభాషనుపట్ల ద్వేషపు వర్తకులలో తమకు గల ప్రజ్ఞను ప్రదర్శించి తమ అనుభవాలను గురించి ప్రసంగించారు. శ్రీ వెంటూల కృష్ణయ్య శ్రీ ఓబయ్యగారు ఖద్దరు వ్యాప్తి కుటీర పరిశ్రమలను గురించి ఉపన్యసించారు.

బందరు

శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మ మహేంద్రస్వాములవారి ఉత్సవాల సందర్భంలో గొప్ప ఊరేగింపు జరిగింది.

మార్కాపురం

వ్యాపారస్థులసభ జె. సూర్యనారాయణశెట్టిగారి అధ్యక్షతను నిన్న జరిగింది. అధ్యక్షులు, బ్యాంకింగుపద్ధతిని గూర్చి ఉపన్యసించారు.

నెల్లూరు

గత 24 న శ్రీ ఎం. రామానుజరావు నాయుడు, ఎం. ఎ. (గౌరవ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు) అధ్యక్షతను నెల్లూరు, చిత్తూరు, కడపజిల్లాల ఆదివెలమ మహాసభ జరిగెను. యీ సంఘ స్థాపకులు శ్రీ చలపతి నాయుడుగారి అకాలమరణమునకు సానుభూతి తెల్పిరి. అధ్యక్షులు, శ్రీ నెల్లూరు వెంకట్రామనాయుడు వెలమల పుట్టుపూర్వోత్తరాలను గురించి. వారి పురోభివృద్ధి మార్గాలనుగురించి ఉపన్యసించిరి.

కోనాడ

విశాఖజిల్లా, కోనాడ గ్రామంలో ప్రథమ హరిజన యువజన సంఘసభ 10 న శ్రీ జి. ఎ. స్వామి అధ్యక్షత క్రింద జరిగింది. మహాత్ముని నాయకత్వం పట్ల సంపూర్ణ విశ్వాసాన్ని వెల్లడిస్తూ, నిర్మాణ కార్యక్రమాన్ని సాగించడానికి తీర్మానించారు.

శ్రీ ఆర్. ఎ. స్వామి, అధ్యక్షులుగను, శ్రీ ఎ. అనిరామమూర్తి, కార్యదర్శిగను ఎన్నుకోబడిరి.

తిమ్మాపురం

గత 20 న పెద్దాపురం తాలూకా తిమ్మాపుర గ్రామసేవాసంఘము వారు నిర్మించిన కస్తూరిబా భవనమునకు శ్రీ పూడి సీతారామశాస్త్రిగారు ప్రారంభోత్సవము జరిపిరి. ఆ సాయంత్రం ఎ. ఎం. లింగన్నగారి అధ్యక్షతను ఖాదీ ఉత్పత్తి కేంద్ర వార్షికోత్సవము జరిగెను. 21 వ తేదీన ఉపయోగ తాలూకా నిర్మాణకార్యక్రమ సభ్యులు సీతారామశాస్త్రిగారి అధ్యక్షతను సమావేశమైరి.

పుల్లంపేట

గత 21 న శ్రీసీతారామ గ్రంథాలయ పదవమందిర యాజమాన్యమున శ్రీ ... జామువారిగారికి సన్మానము చేసిరి. [illegible]

గాడిచర్ల

ఈ నెల 26 వ తేదీన సర్వశిద్ధి తాలూకా చేనేత పారిశ్రామికమహాసభ శ్రీ గొడ్డం సన్యాసిరావుగారి అధ్యక్షతను జరిగినది. నూలు కొరతను పూర్తిచేయుటకు నూలు వడుకు కేంద్రములను స్థాపించి, వానిలో తయారైన నూలుపైననే ఆధారపడవలసి వచ్చునని చెప్పిరి. మరి పలువురు ప్రముఖులు కూడా ఉపన్యసించిరి.

శ్రీ రావు సత్తి హనుమంతరావు, శ్రీ యర్ర రామారావు లను అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నుకొనిరి.

వెల్లటూరు

వెల్లటూరులో గత 22, 23 తేదీలలో గుంటూరుజిల్లా హిందీసభలు జరిగినవి. పలువురు పథికులు, ప్రచారకులు ఉపన్యసించిరి.

శ్రీ మోటూరి నాగభూషణం గారి అధ్యక్షతను బహిరంగసభ జరిగెను. శ్రీ కొల్లి హనుమంతరావుగారి మరణమునకు సానుభూతిని తెలిపిరి. శ్రీ ఉన్నవ రాజగోపాలకృష్ణయ్యగారు హిందీఆవశ్యకతను గూర్చి ఉపన్యసించిరి.

జిల్లా హిందీసభల సందర్భాన శ్రీ మధుసూదనశాస్త్రిగారు శ్రీ రామానంద శర్మగారి ఆధిపత్యమున "భక్తరఘునాథ" హరికథా కాలక్షేపము చేసిరి.

గుడివాడ

కృష్ణాజిల్లా రైతు కాంగ్రెసు సాధారణ సమావేశము శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షత క్రింద జరిగినది. ఆసందర్భమున శ్రీ లింగంనేని పెదకుటుంబరావుగారు అధ్యక్షులు గాను, ఉన్నం శ్రీకృష్ణయ్య, బి. ఎ. బి. యల్. గారు ఉపాధ్యక్షులుగాను, పామిరెడ్డి వెంకటసుబ్బారావురెడ్డిగారు ప్రధాన కార్యదర్శిగాను, కానేటి సుబ్బయ్య, వేముల కూర్మయ్య ఎం. ఎల్. ఎ. గారలు సహాయకార్యదర్శులుగాను ఎన్నుకొనబడిరి. మరి 10 మంది కార్యనిర్వాహక వర్గమునకు సభ్యులుగా ఎన్నుకొనబడిరి.

పత్తికొండ

డోన్ డివిజనల్ డెవలప్ మెంటు కమిటీ డిప్యూటీ కలెక్టరు అధ్యక్షతను ఈ 22 న జరిగింది. తాలూకా అగ్రికల్చరల్ డిమాన్‌స్ట్రేటర్, వనం శంకరశర్మ, శేషాచార్యులు, ... మున్నగువారు మాట్లాడారు. డోన్ డివిజనుకు ప్రభుత్వం వెయ్యిరూపాయలు మంజూరు చేశారు. మొత్తాన్ని ప్రజాసౌకర్యానికి ఉపయోగం చేయాలని అధ్యక్షులు తెలిపారు. డోన్ తాలూకాలో ... పల్లె, పత్తికొండ తాలూకాలో దేవకొండల గ్రామాలను డెవలప్ చేసి తరువాత తాలూకాలో ప్రభుత్వానికి తీర్మానించారు.

శ్రీ నిచత్తి వెంకటసుబ్బయ్య (అ. భా. కాం. మెంబరు) గారు పత్తికొండ కాంగ్రెసు సంఘసభ్యులతో సంప్రదించి, కాంగ్రెస్ కార్యనిర్వహణవిధానానికి చందాలు వసూలుచేస్తున్నారు. కాంగ్రెసు సంఘ సభ్యులు వీరికి విందుచేశారు.

దుగ్గిరాల

ఆయుర్వేద ప్రచారకసమితి యొక్క సప్తమవార్షిక సమావేశము గత 14 తే శ్రీమాన్ డా॥ వి. శ్రీనివాసాచార్యులుగారి అధ్యక్షతన జరిగింది. ఆరవ వార్షిక కార్యనివేదికను జిల్లా కార్యదర్శుల నివేదికలును ఆమోదింపబడెను. ఆయుర్వేద వైద్య సేవద్వారా ప్రజల ఆరోగ్యస్థితిని అభివృద్ధి చేయుటకుగాను ఈసంఘము తయారుచేసిన పంచవర్ష ప్రణాళికను స్వల్ప సవరణలతో అంగీకరించారు. శ్రీమాన్ డా॥ వి. శ్రీనివాసాచార్యులు, శ్రీ వైద్యశేఖర డా॥ ఎస్. వి. హనుమాచార్యులు గార్లు అధ్యక్షుడు, కార్యదర్శిగా ఎన్నుకోబడినారు.

రాజమహేంద్రవరము

శ్రీ సత్యనారాయణ భాగవతారు గారు సంపూర్ణ మహాభారతాన్ని హరికథ చెప్పుతున్నారు. విశ్వబ్రాహ్మణ సంఘంవారు హరిదాసుకు స్వర్ణసింహతలాటం బహూకరించారు. సంకీర్తనా సుధానిధి అని బిరుదు ఇచ్చారు.

పురజన వర్తకులసభ 24 న ముత్తంగి యతిరాజులుగారి అధ్యక్షతను జరిగింది. ... స్వామిశెట్టి అల్లూరి నారాయణరాజు గార్లు మాట్లాడారు. ముత్తంగి యతిరాజులుగారు అధ్యక్షులుగా అల్లూరి నారాయణరాజుగారు కార్యదర్శిగా ఎన్నికలు జరిగినవి.

విశాఖపట్నము

విశాఖపట్నం బార్ అసోసియేషన్ సభ్యులకు సన్లయిఅవుతున్న ... విశ్వాసం పంచెపుటికే గుర్తించిన పోడు వానవేస్తూ నింద యోగ్యంగా లేదని, ఆరోగ్యహాని కలుగుతున్నదని బార్ అసోసియేషనువారు 21 న సమావేశమై నిర్ణయిస్తూ ఒక్క కొట్టువాళ్లనే మేలుకర పుయిస్యాం బారి సభ్యులకు సప్లయి చేయించవలెనని లేదా వారు కార్యదర్శి కోటా ఇవ్వ [illegible]

గుంటూరు

జిల్లా ప్రతికారచయితల సంఘ సమావేశం ఈ 21 న జరిగింది.

వ్యాఖ్యానమందిరంలో ఎస్. బి. శేషయ్యగారు సాయిబాబా జీవితాన్ని వారి మహిమను ఉపన్యసించారు. జిల్లాజడ్జి అధ్యక్షత వహించారు.

గత 10 వ తేదీన హిందూస్థాని స్కౌటు అసోసియేషను జనరల్‌బాడి మీటింగు జరిగెను. శ్రీ ఉప్పుటూరు వెంకటపున్నయ్య, ఎం. ఎల్. ఎ. అధ్యక్షులు శ్రీ కావమాను పుట్టయ్య కార్యదర్శిగాను ఎన్నుకోబడిరి. శ్రీమతి సి. సరోజినీ నాయుడు, ఎం. ఎ. ఎల్. టి. బాలికల స్కౌటుకు కమీషనరుగా ఎన్నుకోబడిరి.

హిందూపురం

హిందూపురం హోల్‌సేల్ క్లాత్ మర్చంట్స్ ఎసోసియేషన్‌వారు 20 న శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో సమావేశమై కె. పి. వెంకటసుబ్బయ్యశెట్టిగారిని అధ్యక్షుడుగను, కె. వి కృష్ణయ్యశెట్టిగారిని ఉపాధ్యక్షుడుగను, పుట్టా నారాయణయ్య శెట్టిగారిని కార్యదర్శిగను యం. యల్. అశ్వత్థనారాయణశెట్టిగారిని సంయుక్తకార్యదర్శిగను, యం. యస్. యస్. లక్ష్మయ్యశెట్టిగారిని కోశాధికారిగను ఎన్నుకున్నారు.

వస్త్రసరఫరా సలహాసంఘానికి వీరిని ఎన్నుకున్నారు. కె. పి. వెంకటసుబ్బయ్య. డి. అశ్వత్థనారాయణయ్య, యం, యస్. సుబ్బయ్యశెట్టి, దాసరి. లక్ష్మయ్య శెట్టి, ఎ. యల్. ఎ. నరసింహయ్యశెట్టిగారులు.

బెజవాడ

జులై 14 నుంచి 19 వరకు ఆంధ్ర సారస్వత పరిషద్వార్షిక సభలు జరుప ఏర్పాట్లు చేయబడినవని 27 వ ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆహ్వానసంఘ ప్రధాన కార్యదర్శి యం. వి. శివశర్మగారు వ్రాస్తున్నారు.

కృష్ణాపుష్కర సందర్భమున వేదాంత మహాసభ, ఆయుర్వేద మహాసభ, పత్రికారచయితల మహాసభ, గ్రంథాలయ (సేవక) మహాసభలుకూడా జరుపదలచారు. కాని సారస్వత మహాధివేశములు, కళాధివేశములు విచ్చేసే సభలను జయప్రదముగా చేయవలసినది. సభలను పోషించగలవారు? శ్రీ శంకరశేఖరీ ప్రాప్రయిటర్ల ఆతిథ్య మొసంగుదురు.

జూన్ 17 న శ్రీ పంటుంపూడి సుందరరావుగారి అధ్యక్షతను, రామమోహన్ గ్రంథాలయములో పట్టణ పౌరసభ జరిగెను. పుష్కరానికివచ్చే యాత్రికుల సౌకర్యానికు వలంటీర్లను ఏర్పాటుచేయటానికి, విజ్ఞాన, వినోద ప్రదర్శనాలను ఏర్పాటు చేయుటకు పౌరులతరపున కృష్ణాపుష్కర కమిటీ అనే ఒక సంఘాన్ని ఏర్పాటుచేసి, ఆసభకు 19 మంది సభ్యులను ఎన్నుకొన్నారు.

బెజవాడనగర ఆంధ్రసభ నూతనసభ్యుల సమావేశము, గత 17 వ తేదీన శ్రీ పొణుగుపాటి వెంకట నాగభూషణంగారి అధ్యక్షతను, శ్రీ త్రిపురాంబా మల్లేశ్వరాంధ్ర గ్రంథాలయములో జరిగింది. ఆసందర్భమున యీసభయొక్క క్రొత్త అధికారవర్గమును, పశ్చిమకృష్ణా ఆంధ్రసభకు యీ సభతరఫున స్థాయిసభ్యులను ఎన్నుకొనిరి.

కడప

జూన్, 27 జిల్లా ఆహారసంఘము గత 27 న జిల్లాకలెక్టరు రావుసాహెబ్ యం. ఆర్. బంగారురాజుగారి అధ్యక్షతను కలెక్టరు ఆఫీసులో సమావేశమైనది. ఈ సంవత్సరము 20000 ఎకరాలు వరిపంట వెయ్యకపోవటానికి కారణమేమని అడుగగా పల్లపు నిర్ణయించిన సరతక్కువగా నుండి లాభసాటికానందున, రైతులు కొరుకు. వేరుసెనగ, పొగాకు వంటివైన పైర్లు వేయుటవల్ల వరిపంట తగ్గిందని శ్రీ సి. ఎల్. నరసింహారెడ్డిగారు సంజాయిషీ యిచ్చారు.

అసలు కారణం మరికొందనియు, కౌరుపులలో నీరు చాలినంత లేనందున వరిపంట తగ్గినదనియు, గత సంవత్సరం కన్న యీ సంవత్సరం 600 యకరాలు మాత్రమే కొరకు అదనంగా వేయబడినదనియు శనగ అసలు పక్కు వేసనియు జిల్లా అగ్రికల్చరల్ ఆఫీసరు రె. జగన్నాథరావుగారు తెలిపిరి. అగ్రికల్చరల్ ఆఫీసరు చెప్పినదానిని బలపరుస్తూ కలెక్టరు నిర్ణయించిన ధరలను సవరించవలసిన అవసరంలేదని రాజంపేట డివిజను ఆఫీసరు చెప్పిరి.

జూన్, 26. జాతీయ యుద్ధసంగ్రహ ప్రచారక మోటారువంటి స్తబ్ధటం తాలూకా కొండూరు పోలీసుస్టేషను సమీపంలో ఒక ముసలమ్మపై పోగా ఆమె చనిపోయింది. వానకు కిందదెబ్బ తగిలింది. వాహనంలోని వారికేమీ అపాయంజరగలేదు. పోలీసు విచారణ జరుగుచున్నదని అని తెలుస్తున్నది.

సేవనలు వారు ప్రసంగ సభ

గుంటూరు, జులై 1 ... [illegible]

మదరాసు రేడియో

జూలై 4 బుధవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30: సా॥ 6-50 వి. హరికీర్తనం (నాగస్వరం) మ॥ 1-0 సా॥ 5-30 ఏ. నారాయణరావు మ॥2 10 టి. ఆర్. సావిత్రి మ॥ 2-30 ఆర్. శ్రీనివాసన్ సా॥ 7-15, రా॥ 8-15 రుక్మిణీనాదుదేవన్ రా॥ 10-0 టాకీ రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-40: మ॥ 2-5 తెలుగులో వార్తలు సా॥ 7-0 పుస్తకసమీక్ష సా॥ 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 రా॥ 8-45 కే యస్. అళగిరిస్వామి (ఫిడేలు) సా॥ 6-0 రా॥ 8-15 యం. కే. కమలాంబాళ్ రా॥ 10-0 యూరోపియన్ సంగీతపు రికార్డులు.

మదరాసు ధరలు

మదరాసు, జులై 2:

వేరుసెనగ; (531 పౌ॥ బా॥ 1-కి ఎప్పుకోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషిన్‌పప్పు డిపో ఆఫీసుధర 58-8-0 59-8-0 వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంది) 1-కి చెక్కురకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ (సేల్సుటాక్సులో సహా) రు. 135-0-0 కొబ్బరియనూనె 38 పౌనుగల డబ్బా 1-కి 19-12-9 కొబ్బరికాయలు (సిలోనురకం 1100-కి 130-0-0 150-0-0; రెండోరకం కొరడాచేరి 95-0-0- 105-0-0; ఆముదము (మిల్ డెలివరి) ఎప్పుడెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది 195-0-0. చక్కెర: కాన్పూరు 52-6-1 53-0-4.

నూలుధరలు

మధురమిల్సు:- 20 నెం. బూడిదెరంగు (10 పౌ) రూ. 11-9-0. 40 నెం. బూడిదెరంగు (10 పౌ) 17-14-0. 60 నెం. బూడిదెరంగు (5 పౌ) 19-0-0. 80 నెం. బూడిదెరంగు (5పౌ) 25-0-0. కోయంబత్తూరు మిల్సు:- నెం. 20½ కంబోడియా (10 పౌ) 11-10-0 40 నెం. కాపదేసు (10 పౌ) 17-14-0. 40 నెం. ఇతరరకాలు (10పౌ) 17-14-0. 60 నెం. కొఠారి మొదటిరకం (5 పౌ) 19-0-0. 60 నెం. కొచ్చిన్ (5 పౌ) 19-0-0. 80 నెం. ఇతరరకాలు (5 పౌ) 25-0-0. 100 నెం. ఇతరరకాలు (5 పౌ) రూ. 32-8-0

ప్రకటన

ఆదోనిలో మా ఆంధ్ర దిన, సచిత్రవార, భారతి పత్రికలను వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు శ్రీ జి. రాచన్నగారిని శ్రీ సి. రంగారావుగారి స్థానే మా న్యూస్ ఏజంటుగా ది 1-7-1945 నుండి నియమించినాము.

మేనేజరు.

రాజవైద్య బి. యస్. రావుగారి (గంజాం ఆయుర్వేదిక ఫార్మసీ, బరంపురం)

"శ్వేతకుష్ఠుపోయినది"

నా పెదవులు, చేతివేళ్లు, మోకాళ్లు, మొలచుట్టు కలిగియున్న తెల్లనివర్ణము గల శ్వేతకుష్ఠు తెల్లబొల్లి మచ్చలు గురించి కొన్ని యోవనచికిత్సలు చేసినను లాభము లేకపోయినది. భ్రమరమారి చూర్ణము, మైలను ఆరుమాసములు పట్టుదలగా ఉపయోగించితిని. బొల్లి మచ్చలన్ని ఇంద్రజాలమువలె మాయమైపోయినవి. మచ్చ వున్న తావు కూడా కనిపించదు.

(సం) షేక్ ఖాసింసాహేబు,
టి టి ... , జంక్షన్ ... B N.Ry

శుద్ధ వెండి ఎనామిల్ నగలు!

నాజూకైన పనితనము

గాజులు (ప్లెయిను)		జత	రు 2-1-0
,, ,,	పెద్ద ,,	జత	రు 2-10-0
చెవుల్లు ,,	చిన్నవి ,,	జత	రు 4-4-0
,, ,,	పెద్దవి ,,	జత	రు 5-0-0
పంచె ,,	చిన్నవి ,,	జత	రు 2-6-0
,, ,,	పెద్దవి ,,	జత	రు 2-12-0
చీర పిన్నులు	ఒక్కొక్కటి		రు 2-8-0
తల యిసులు పెద్దవి	,,		రు 3-0-0
తల యిసులు చిన్నవి	,,		రు 2-8-0
పుంగనులు			రు 1-4-0
రిస్టువాచి గొలుసు			రు 6-0-0
లోలాకులు		జత	రు 1-12-0
,, [illegible]		జత	రు 2-4-0
కఫ్ లింకులు		జత	రు 2-8-0
[illegible]			రు 6-0-0

[illegible]

S. AHMAD ALY,
16, Venkatachalam Lane, Madras.



బెంగాల్ నాగపూర్ రైల్వే

పూరీ రథజాతర మహోత్సవమునకు రైలుప్రయాణ నిషేధము

పూరీ, సఖిగోపాల్, భువనేశ్వరము

లందు జరుగు పైఉత్సవమునకు పోవు యాత్రికులు తలంపబడిన రెండవతరగతి, భారత దేశరక్షణ నిబంధనల క్రింద ఒరిస్సా గవర్నమెంటువారు జారీచేసిన ఉత్తరువుమేరకు, దిగువ తెలిపిన స్టేషనులమధ్య ప్రయాణికులకు రైల్వేలవారు టిక్కెట్లు జారీచేయరు.

కటక్, బలుగాన్ (రెండుసహా) స్టేషనులమధ్య అన్నిస్టేషనులకు, డెలాంగ్, పూరీ (రెండుసహా) మధ్య అన్నిస్టేషనులకు, 1945 జులై 6 వ తేది మొదలు 19 వ తేదివరకు (రెండురోజులు సహా). కటక్-పూరి-బలుగాన్ సెక్షను మీద యే రెండుస్టేషనులమధ్య స్టేషనుకైనను ప్రయాణము చేయు ప్రయాణీకులకు యీనిషేధము వర్తించదు.

కమర్షియల్ ట్రాఫిక్ మేనేజరు.

కావలెను

15 సంవత్సరముల నుంచి విదేశ వస్తువులకు Official Stockists గా యుండి స్వదేశవస్తువులు కూడా వ్యాపారము చేయుచున్న ఒక కంపెనీ wholesale వ్యాపారము చేయుటకున్నూ, 1945-వ సం॥ జూలై నుండి గుంటూరులో బ్రాంచి పెట్టుటకున్నూ రూ॥ 5000/- నుండి 10000 పెట్టుబడి పెట్టగల భాగస్వామి యెవరైనా కావలెను. వివరములకు బెజవాడ ఆంధ్రపత్రిక ఏజంటుతో మాట్లాడవలెను.

CATARACT

Try Degon's "EYE-CURE" (Regd.) a guaranteed specific for CATARACT and all other eye-troubles. No risk. Thousands cured without operation. Safe, sure, world-wide reputed and tested. Success guaranteed Particulars free, Price Re 3/- postage A. 12

KAMALA WORKS (AP),
Fanchpota, BENGAL.

చందనరసాయనం (రిజిస్టర్డు)

(చందన షర్బతు)



వైద్యశాస్త్రి
కే. పి. కే. కరుప్ప
ఫిజిషియన్ & ప్రొప్రైటరు

సేవపేర్పు గుణముగల మంచి సుగంధపూరితమైన చందనములోని ముఖ్యద్రవ్యములను, వివిధములైన మూలికలు, ఔషధములు, పంచదారలను కలిపి శాస్త్రీయముగా తయారుచేసిన రసాయనము

అన్నిరకాల సుఖవంటవ్యాధులు ఎందుకు చందన రసాయనము అద్భుతనివారిణి. గనేరియా, ఇంద్రియనష్టము, మూత్రవ్యాధి, తదితరవ్యాధులు లనగా గుండెమంట, పడిదాహమెక్కువ, బలహీనత, నీరసము, దడ, పాండురోగము మొదలైనవాటికిగూడ యిది బాగా గుణమిచ్చును. మరియు రక్తమును వృద్ధిపరచి. శరీరపుష్టిని తెచ్చును.

వాడుక: రోజుకు రెండుసార్లు. దడపడు ఒక్కొక్కచెంచా చందన పుచ్చుకొని దరువాత నాలుగు ఆవుపాలలో పంచదార కలిపి ఒక గిన్నెడు త్రాగవలెను.

ఖరీదు: సీసా 1-కి రు 5/-లు (ప్యాకింగు పోస్టేజి వేరు)
కావలయు వారు ఇంగ్లీషులో వ్రాయుడు.
వివరములకు

Bharatha Vaidya Sala, (Regd.) Estd. 1919
CHALAKUDY—COCHIN STATE.

అందమయిన నిగనిగలాడు వెండ్రుకలు కావలెనంటే

కేశమిత్ర

తలనూనె వాడుడు.

చుండు, బట్టతల పోగొట్టును.

కెమిస్టులందరివద్దను, స్టోరులలోను దొరకును. లేదా నేరుగ అడ్రసునుండి తెప్పించుకొనవచ్చును.

లిటిల్సు ఓరియంటల్ బాం అండ్ ఫార్మస్యూటికల్సు, లిమిటెడ్,

11-12, ఫస్టులైన్ బీచి, మదరాసు.

రిజువైన్ ఔషధక్రమముచే

యౌవనపు

ఆనంద దినములు

తిరిగి పొందండి.

యౌవనం తిరిగి పొందేది ఎట్లు?

ఆశ్చర్యమేమంటే యౌవనం వారంరోజులలో తిరిగి సమకూరుతుంది కాని. ఈ వారంరోజులూ నిష్కర్షగా ఆత్మనిగ్రహం అవలంబించాలి. కాబట్టి ఇలా నిగ్రహించగలవారు ఈ ఔషధం ఉపయోగించాలి. మొదటిరోజునే ఒక అద్భుతమైన మార్పు కనబడుతుంది. చెయ్యవలసిందంతా దీని వారంరోజులు నిగ్రహించటం. ఆపైన సంవత్సరాలకొలది మీకు తిరిగి జవసత్వాలు లోపించవు. రెండు మందులున్నవి - ఒకటి లోపలకు పుచ్చుకునేది, రెండవది పై పూతకు. ఈ ఔషధ క్రమమంతా కలిసి రిజువైన్ అని ప్రసిద్ధిపొందింది. లోపలి మందు మొదటి మోతాదే సర్వసంపూర్ణమైన మార్పు ఆరంభమైనట్లు మహాత్తరంగా పనిచేస్తుంది. పై పూత మందు కూడా మొదటిరోజునుంచే అద్భుతశక్తి చూపిస్తుంది. మనిషి నిస్త్రాణపోతాడు. ఏమంటే ఒక సముద్రమంత శక్తి, ఉత్సాహం, వీర్యప్రవాహంగా పొంగివస్తుంది. ఈ ఔషధములను ఆరోగ్యవంతుడుపయోగించినా ఆతడు పూర్తియౌవనం అనుభవిస్తాడు.

వెల: పూర్తి క్రమం రు. 6/- పోస్టేజి అ. 10/-లు అదనము.

7 రోజులు పూర్తిగా ఆత్మనిగ్రహం అవలంబిస్తామని వాగ్దానం చేసే వారికే ఈ మందులు పంపబడును.

Address to - AKSIRI DAWAKHANA,
Kalan Mahal (A. P. M.) P. B. 41, DELHI.

జె. డబ్ల్యు. డిపో వారి

[illegible]

ఆహారంగాను ఔషధంగానూ గుణం జేసేదిది.
మనమూలికొత్తభానం పసి పిల్లల ప్రాణ పంజరం.
దీని ఉపయోగమున పిల్లలకారోగ్యంతోపాటు తల్లిదండ్రులకు సుఖనిద్రయుగల్గు.

దీర్ఘాయువు..
కోహినూరు దట్టదారాలు, గరిపటం, పట్టుదారం ట్వయినులు చాలకాలము పనిచేయును. అవి యిండియాలో ఆధునికమైన మెషినులతో తయారుచేయబడి తృప్తిగా పనిచేయునట్లు విశ్వసింపదగియున్నవి.
Kohinoor
SEWING THREADS & TWINES
Enquiries to:- NAHALCHAND LALOOCHAND
Baria Building, Pydhonie, BOMBAY.
Sadar Bazar, Delhi; Bazar Bikanarian, Amritsar; Buranpuri Bhagol, Surat.
Distributors for Mysore State:
Himatlal Laxmichand & Co., Kumbhar Peth, Bangalore.
N1227

కాలేజీలలో ప్రవేశము

సిండికేట్‌వారు నిబంధనలు సడలించుట

మదరాసు, జులయి 1: మదరాసు విశ్వవిద్యాలయం సిండికేటుసభ నిన్న సాయంకాలం జరిగినపుడు, ప్రతి కాలేజీలో అవకాశము లుండి మాచుకొని తగిన సిబ్బందిని నియమించే షరతుపై ఆర్ట్సు తరగతులలో 50 మందికి మించకుండా ఎక్కువ విద్యార్థులను చేర్చుకొనుటకును, సైన్సు లాబరేటరీలు ఉపాధ్యాయులు తగినంతమంది యున్నచోట కొద్దిగా ఎక్కువ విద్యార్థులను చేర్చుకొనుటకును, అనుమతి యిచ్చుటకు వైసు ఛాన్సలరుకి అధికారమిచ్చుచు తీర్మానించబడెను.

ఈయేర్పాటు కేవలం తాత్కాలికంగా యీసంవత్సరం మట్టుకేననియు, అధికంగా విద్యార్థులను చేర్చుకొనుటకు తగిన ఏర్పాటులు స్థిరంగా చేసినట్లు కాలేజీలు విశ్వవిద్యాలయోపసంఘంవారికి ఋజావు చేస్తేతప్ప, వచ్చే యేడే అవకాశం వుండదనియు సిండికేటువారు సూచించిరి.

విశ్వవిద్యాలయ విద్యాలయ వ్యవహారములగూర్చి యితరులు, యితర సంస్థలును శ్రద్ధతీసుకొని సలహా చేయుచున్నందుకు సంతసించుచు, విశ్వవిద్యాలయ నియమములు విద్యా శిక్షణా సాటవము తగ్గిపోకుండా వుండాలని ఉద్దేశించి చేయబడినవని గుర్తించాలనిసూచింపబడెను.

సభానంతరం సిండికేటువారు ఒక ప్రకటన గావించిరి. అందు వైసు ఛాన్సలరుగారు 1943 సెప్టంబరు, 1944 సెప్టంబరు మాసములందు జరిగిన అకడమిక్ కౌన్సిలు సభలయందే, కాలేజీలలో విద్యార్థులకు స్థలం చాల నంతమంది హాజరగుదురని సూచించి, అందుకు తగినట్లు వృత్తి విద్య కాలేజీలు యితర కాలేజీలు క్రొత్తవి స్థాపించాలని సూచించియుండిరనియు, అందుకు ప్రజాసహాయమునుగూడ కోరిరనియు తెలుపబడెను. విశ్వవిద్యాలయానికి చెందిన కాలేజీలలో పట్టినంతమంది విద్యార్థులు 1944 జూను లోనే చేరిరని తెలిపియున్నారు. అంతకన్న ఎక్కువ చేర్చుకుంటే బోధన శ్రద్ధ తగ్గిపోవుననియు చెప్పిరి. 1945-46 లో రెండు ఆర్ట్సు సైన్సు కాలేజిలు, ఒక ట్రయినింగు కాలేజీ క్రొత్తగ స్థాపించబడినవి. వీలయినంతవరకు ఎక్కువమంది సైన్సు విద్యార్థులను చేర్చుకొన్నారు అని తెలుపబడెను.

డా॥ శర్మగారి పాఠశాల

మదరాసు, జూలై 1: మైలాపూరు ఇలియట్సురోడులోనున్న డా॥ వి. ఎస్. శర్మదంపతుల 'బిడ్డలతోటబడి'లో 3 వ ఫారము ప్రారంభోత్సవమును నిన్న సాయంకాలం డా॥ బి. బి. డే విద్యాశాఖ డైరెక్టరు జరిపిరి. ఈపాఠశాల ఆరేళ్లక్రిందట ఆరుగురు బాలురతో డా॥ శర్మగారు ప్రారంభించిరనియు, యిపుడందు 300 పైగా బాలబాలికలున్నారంటే, దాని అభివృద్ధి యోగ్యతగూర్చి శర్మదంపతుల సమగ్రతగూర్చి వేరుగ చెప్పనవసరం లేదనియు డా॥ డేగారు తెలిపిరి. నేటికాలం విద్యాసంస్థలు విశేషసంఖ్యగ అసమర్థులగు విద్యావంతులను తయారుచేయు ఫ్యాక్టరీలవలె నున్నవి. ప్రాథమిక విద్యావ్యాప్తికి తగిన ఉపాధ్యాయులు దొరకుటలేదు, ఈ పాఠశాల అటువంటి ఫ్యాక్టరీకాక కిండరుగార్డెను, అంటే బాలురతోటవలె నున్నదనియు, ప్రతి ఒక విద్యార్థిలోని ప్రత్యేక గుణమును అభిలాషను గమనించి వారి కుచితమగు విద్యను వారు నేర్పుచున్నారనియు, అది ప్రశంసార్హము, ప్రజలంతా వారికి తోడ్పడవలెనని డా॥ డేగారు నుడివిరి.

శ్రీమతి సుబ్బలక్ష్మి, టి. ఆర్. వెంకటరామశాస్త్రి, బేగం అమీరుద్దీను, రా. సా. ఎన్. గణేశ్వరరావుగారును ప్రభృతులు కొనియాడుచు ఉపన్యసించిరి.

మిల్లుబోర్డుల రాబడి పెంపుట

మిల్లుబోర్డులకు ఖర్చు లెక్కువయి రాబడి చాలనందున బోర్డులకువచ్చు భూమిశిస్తు రూపాయికి 0-1-6 నుండి 0-2-0 చొ॥న పెంచుటకు సవరణ చట్టమును మద్రాసు ప్రభుత్వంవారు ప్రకటించిరి. ఇది గవర్నరుగారి అనుమతినిపొంది 1945 జులయి 1 నుండి అమలులోకి వచ్చెను.

చవకరకం బట్ట

మిల్లులందు నూటికి 90 వంతు ప్రజలకై చవుకరకం (యుటిలిటీ) బట్టతయారు చేయుటకు ప్రభుత్వంవారు యేర్పాటు చేయుచున్నారు. ఈ యేర్పాటువలనమిల్లులందు మంచిసరకు తయారుకాక, ఎక్కువమంది కోరని అల్పరకం తయారగుచుందనియు, అందుచే విదేశస్థులకు అవకాశం హెచ్చుతూ, విదేశీ వర్తకులకు లాభించుననియు, వివిధ రకాలు తయారుచేయుటకు మిల్లులకు అనుమతించవలెననియు ఆంధ్రవాణిజ్యసంఘంవారు ప్రభుత్వంవారికి వ్రాసిరి.

వేవెల్ ప్రతిపాదనలు

సర్‌రాధాకృష్ణన్‌ఉపన్యాసం

మదరాసు, జులయి 1: సర్ రాధాకృష్ణనుగారు, మదరాసులో కాశీ ఇంజనీరుల సంఘం ప్రారంభోత్సవం నిన్న సాయంకాలం జరుపుచు, కాశీ విశ్వవిద్యాలయంలో చదివిన ప్రాత విద్యార్థులందరిని, యీ ఇంజనీరింగు సంఘం కూడదీయాలన్నారు. సాంఘిక సమస్యలు రాజకీయాలలోనే కనబడుచుందికాని, జాడ్యాలు దేదరికం నిరుద్యోగం వీటిలో కనబడవు. అవి అన్ని మతాలవు ఒక్కలాగే వస్తాయి. వాటిని పోగొట్టుటకు అన్ని సంఘాల అతివాదులు పోటీబడుటలేదనిరి.

వేవెలు సూచనలగూర్చి తెల్పుచు, ప్రతిష్టంభనం తొలగి, సిమ్లా సభలో మాంద్య మేర్పడిందనిరి. చివరివరకు ఉత్సాహం చూపుట అవసరం.

ముస్లిములలో ఎక్కువమంది హిందూమతంనుండి ఆ మతంలోకి వెళ్లినవారేగనుక, సహజంగా భారతీయులందరు ఆచార వ్యవహార ప్రవర్తనలయందు ఒకటిగానే యుందురనిరి.

కాంగ్రెసుకి అధికసంఖ్యాబలం పోతుంది

హిందూమహాసభ ప్రధాన కార్యదర్శి వి. జి. దేశపాండ్యగారు నిన్న సాయంకాలం రనడే హాలులో ఉపన్యసించుచు, సిమ్లాసభ పూర్తిగ భగ్నమయితే తాను సంతోషిస్తాననిరి. క్రిప్సు సూచనలకన్న వేవెలుసూచనలు అన్యాయంగా నున్నవి. క్రిప్సు సూచనలలో దేశరక్షణ బాధ్యత కొంతవరకైన భారతీయుల పరమొనర్చిరి. ఇందదిలేదు. వైస్రాయి 'వీటో' అధికారం ఉన్నంతకాలం, విదేశవ్యవహారాలు నెహ్రూగారికి కొప్పగించినా ఉపయోగం లేదు. లీగు, బ్రిటిషుప్రభుత్వం, యితర అల్పసంఖ్యాక వర్గాలు కలసి కార్యవర్గమునందు కాంగ్రెసునకు అధిక సంఖ్యాబలం లేకుండా చేసేవారు. హిందూ మహాసభవారు యీ అపభ్రంశపు సూచనలు అంగీకరింపరని తెలిసే, క్రిప్సు రాయబారంలప్పుడు పిలిచినా యీసారి వారిని వైస్రాయి పిలువలేదు. దీనిఫలితంగా యికముందు రాష్ట్రాలలో కాంగ్రెసు మంత్రివర్గాలు రావు, లీగుతో కలిసి కలగల్పు మంత్రివర్గాలు వస్తాయని దేశపాండ్యగారనిరి.

మోమినుముస్లిములకు ప్రాతినిధ్యం కావాలి

సిమ్లా, జూను 30: అఖిలభారత మోమిను మహాసభ వైసు ప్రెసిడెంటగు అబ్దుల్ ఖయ్యాం అన్సారీగారు వైస్రాయికి, ఆజాదుగారికి గాంధిమహాత్మునకు, జిన్నాగారికి యీక్రింది రీతిగా తంతివార్తలను పంపించారు.

మోమిను మహమ్మదీయుల, సంఖ్యాధిక్యతను బట్టియు, వారికిగల ప్రాధాన్యమునుబట్టియు, క్రొత్తగా ఏర్పాటు చేయబడే కార్యవర్గములో ఒక సభ్యత్వస్థానము మోమిను మహమ్మదీయులకు యివ్వవలెను.

పంజాబు అసెంబ్లి కాంగ్రెసు సభ్యుల సభ

సిమ్లా, జూను 30: పంజాబు అసెంబ్లీలోని కాంగ్రెసుపార్టీ సభ్యులైనవారు సుమారు 12 మంది ప్రస్తుతం సిమ్లాలో మకాము చేసియున్నారు. వీరు కలిసికొని తమలోతాము ఇష్టాగోష్ఠిగా మాట్లాడుకొని వేవెలు ప్లానును గూర్చి మాజీ కాంగ్రెసు ప్రధానమంత్రులతో చర్చించారు.

నేషనలిస్టు మహమ్మదీయ నాయకుల రాక

ఢిల్లీ, జూన్ 30: అఖిలభారత జమైతుల్ ఉలేమాయి హింద్ మహాసభ ప్రెసిడెంటగు మౌలానా హుస్సేను అహమ్మద్ మద్నీ గారున్నూ, కార్యదర్శియగు మౌలానా మహమ్మదు హిఫ్జ్ రహమాను గారున్నూ కాంగ్రెసు ప్రెసిడెంటగు ఆజాదుగారి ఆహ్వానమును స్వీకరించి రేపు ఢిల్లీనుంచి సిమ్లాకు బయలుదేరి పోతున్నారు.

వేవెలు పథకం మంచి తరుణం

డక్కా, జూను 29: డక్కా విశ్వవిద్యాలయ వైసుఛాన్సలరగు ఖాన్‌బహదూరు డా. యం. హాసన్‌గారు నిన్న డక్కా విశ్వవిద్యాలయ పరిపాలకవర్గ సభలో ఉపన్యసిస్తూ యిలా అన్నారు:

వేవెలుప్రభువు ఏ ఉద్దేశంతో తన ప్రతిపాదనలు సూచించియుండెనో భారతీయ ప్రముఖులందరును గ్రహించి, తమలో తమకుగల సొంత దురభిమానమును కక్షను విసర్జించుకొని, యీ అవకాశమును సద్వినియోగ మొనర్చుకొనుటకై కృషిచెయ్యాలి. వేవెలుప్రభువు సూచించిన పథకం చాలా సమంజసంగా ఉంది. ఆచరణయోగ్యంగా ఉంది. ఏవో కొన్ని పార్టీ వివాదములను పెట్టుకొని చిల్లరవిషయములను మాత్రమే గమనించి ప్రధానాంశములను గమనింపక యీ మంచి తరుణమును పోగొట్టుకొనే యెడల అది చాలా విషాదకరమయిన విషయము.

చైనాసేనలు ఇండోచైనా సరిహద్దు దాటాయి

మూడుపట్నాలువశమైనవి

పరిపూర్ణమైన దండయాత్ర కాదు

చుంకింగ్ జూలై 1. చైనానుంచి ఇండోచైనా, సయాము, మలయాలకు మెట్టమార్గానుండే జపానువారి రవాణా మార్గాన్ని ఛేదించేందుకు దాడిచేస్తున్న చైనాబలాలు ఇండోచైనా సరిహద్దును పలుస్థలాలలో దాటి యీశాన్య ఇండోచైనాలోని మూడుపట్నాలను ఆక్రమించుకున్నవి. ఇది పరిపూర్ణమగు దండయాత్ర కాదని శత్రుసేనలు తలపెట్టే కార్యక్రమమును చెడగొట్టుటకు యీ విధంగా చైనా బలాలు వర్తిస్తున్నాయని వార్తలు సూచిస్తున్నవి.

సరిహద్దుకు అనతిదూరంలో కోనాంగ్‌కు 70 మైళ్లు యీశాన్యంలోని హాంగావన్ అదేవిధంగా 20 మైళ్లు దూరమున గల ట్రంగ్ కాన్‌ఫూ, కులాంగ్ పట్నాలు చైనా బలాలస్వాధీనమైనవి.

వెనక అమెరికన్ విమానస్థావరంగా నుండిన ల్యూచౌను జపానువారి చేతుల్లోనుండి తిరిగి ఆక్రమించుకున్న చైనా సేనలిపుడు హాంగ్‌కాంగుకు 145 మైళ్లలో నున్నవి. అవి క్వాంగ్సీ హునాన్ రైల్వే మీదుగాను క్వేలిన్ వైపుగాను ముందుకు తోసుకొని వెళ్లుచున్నవి.

ల్యూచౌకు వాయవ్యాన ల్యూచెంగ్ అనే నగరమును చైనావారు పూర్తిగా చుట్టుముట్టి దెబ్బతీస్తున్నారు. క్వేలిన్ పశ్చిమాన 83 మైళ్లలో గల పీహా అను పట్నమున చైనాబలాలు చొచ్చుకొనిపోయినవి. అక్కడి వీధులలో యిపుడు పోరాటం సాగుతోంది. ఈ పట్నం యిటీవల అనేకమారులు చేతులు మారింది.

ల్యూచౌకు ఆగ్నేయంలో నదిగట్టున గల క్వేసెంగు అనే స్థలమును చైనావారు జూన్ 21 వ తేదీని తిరిగి పట్టుకున్నారని చైనీయ ప్రకటన తెలుపుచున్నది.

జపానుసేనల తిరుగుదాడి

ఇండోచైనా సరిహద్దులో క్వాంగ్సీ వద్ద గల లోచాంగు పట్నమందలి జపాను సైనికులు ఇటీవల చైనావారు ఆక్రమించుకున్న చెంగుచిన్ఫా అనే స్థలంపై తిరుగుదాడి మొదలుపెట్టారు. (రాయిటరు)

వెడిమెయర్ సేనాని సంచారం

చుంకింగ్, జూలై 1: చైనాలో అమెరికన్‌దళాల సేనాని లె॥ జనరల్ ఆల్బర్టు సి వెడిమెయర్ చైనా నాయవ్య ప్రాంతమున చైనాసేనలను అమెరికన్ శిక్షణాకేంద్రాలను 11 రోజులపాటు తనిఖీచేసి చుంకింగు తిరిగివచ్చాడు. చైనాలో సాంపెట్టువంటి సైనిక శిక్షణాకేంద్రమును చెంగ్టూ అనేస్థలంలో దక్షిణ మంగోలియా ఉత్తరాన హెట్టావరకు గల పశ్చిమ సైనిక విన్యాసాలను అతడు గమనించాడు. పట్టాలో చైనాయొక్క శ్రేష్టమైన సేనల సుశిక్షితమై మంచిస్థితిలో సంసిద్ధం వీక్షించాడు. (రాయిటరు)

బ్రిటిష్ సామ్రాజ్య తత్వానికి కాంగ్రెసు తోడ్పడదు

సిమ్లా, జూను 30: భారతదేశ స్వాతంత్ర్యం కొరకు కాంగ్రెసు కృషిచేస్తోంది. కనుక, ఆసియాఖండ రాజ్యాలలో బ్రిటిష్ సామ్రాజ్యాధికారం ప్రతిష్ఠించి విస్తరింప జేయుటకు బ్రిటిష్‌వారికి కాంగ్రెస్ తోడ్పడజాలదు. బర్మాలోను, డచ్చి యీస్టు యిండీసు దీవులలోను సింగపూరులోను ప్రజలకు స్వాతంత్ర్యం లభించుట కొరకే కాంగ్రెసువారు సహాయం చేయగలరుగాని ఆ రాజ్యాలు సామ్రాజ్య నిరంకుశాధికారముక్రింద పరాధీన రాజ్యాలుగా పడిఉండుటకు కాంగ్రెసు తోడ్పడదు. ఇతర రాజ్యాలు పరాధీనమై ఉంటే భారతదేశం స్వాతంత్ర్యమును అనుభవింపజాలదు అని, శ్రీమతి కమలాదేవిగారు ప్రకటించారు.

సిమ్లాలో కాం. వ. కమిటీ చర్చించేవిషయాలు

సిమ్లా, జూను 30 సిమ్లాలో కాంగ్రెస్ వర్కింగుకమిటీ సమావేశమై యీ క్రింది రెండువిషయములను చర్చించును.

(1) వైస్రాయి కార్యవర్గములో నియమింపబడుటకు అర్హులైనవారి పేరుల జాబితాను వైస్రాయికి దాఖలుచేయుటకై తయారు చేయడం.

(2) ప్రస్తుతం గవర్నరులచే 93 సె॥ ప్రకారంగా పరిపాలింపబడుచున్న రాష్ట్రములలో మంత్రివర్గములను పునః ప్రతిష్ఠించడం—ఈ రెండు విషయములు చర్చించబడును.

సిమ్లాలో కాంగ్రెసు వర్కింగుకమిటీ సమావేశమగుట యిదియే మొదటి పర్యాయము— వర్కింగుకమిటీ నాయకులకు ఇచట సన్మానములు చేయుటకు ఏర్పాటు జరుగుచున్నది.

Telegram: "Santha" Trichinopoly
ఒరిజినల్
శాంతా వజ్రములు
మిక్కిలి ప్రకాశమైనవి
రిజిష్టర్డు

నెం. 61228
రాయల్ స్టార్ వజ్రములు
గ్యారంటీ పౌను గోల్డిమ్మిలో తయారుచేయబడిన రాళ్లుపెట్టిన నగలు మావద్ద చిక్కును.
బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.
ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్ములు నాయుడు, షరాఫు వ్యాపారం, పెద్ద బజారు, తిరుచినాపల్లి.

క్రొత్త స్టాకు యిపుడు లభించును.
అద్భుతమైన రోమనాశని

ఆజాద్ సబ్బు
AZAD SOAP
A WONDERFUL HAIR REMOVER
ప్రతిచోట దొరకును.

మీరు బక్కపలచనగాను, ఆరోగ్యముగాను యేల ఉండగూడదు?

ప్రతిరాత్రియు రెండు బైల్‌బీన్సు సేవించవలెనను సూత్రము అనుసరించిన మీకు సుఖము, ఆరోగ్యము, అందము ఆనందకరమయిన జీవితము చేకూరును.
బైల్‌బీన్సుమీకు క్రొత్త ఆరోగ్యమును బలము నిచ్చుటయే గాక మీఆకారమును మార్చి మిమ్ములను బక్కపల్చగాను, యువకులుగాను చేయును. మీరు సర్వకాలమును ఆరోగ్యముగాను, అందముగాను నుండవలెనన్న నిద్రింపబోవుటకు ముందు రెండు బైల్ బీన్సును సేవించుడు.
ప్రతిరోజు 10,00,000 బైల్‌బీన్సుకు పైగా అమ్మబడుచున్నవి.
క్రొత్త స్టాకులు వచ్చినవి.
లోకల్ ఏజంట్లు:— దాదా అండ్ కో, పి. టి. మద్రాసు.

బైల్‌బీన్సు పనిచేయువిధము:— బైల్‌బీన్సు శుద్ధమైనదుంపపదార్థములతో తయారుచేయబడుటచే ప్రతిరాత్రియు సుఖముగా సేవింపవచ్చును. అవి శరీరమును బలపర్చును, రక్తమును శుద్ధపర్చును, ప్రతిదినము సుఖవిరేచనమగునట్లు చేయును.
BILE BEANS
బైల్ బీన్సు సుఖముగాను, అందముగాను ఉంచును.

భయమెందుకు
మందులేనేలేవన్న మహాకుష్ఠులకు, సవా మేహ, వెస.
సవావ్యాధులను:—
"లెప్రర్ క్యూర్"
యాపుమాపి సంపూర్ణారోగ్యం సమకూర్చుతోంది!!
లక్ష్మి & కో (రిజిష్టర్డు) H O. వాల్తేరు R S.
బ్రాంచి: 2/135, బ్రాడ్వే, పో. బా. నెం 137, మద్రాసు

సాంఘిక దోషమును సరిదిద్దు విధము..
రెండేండ్లకుపూర్వము బ్లాక్‌మార్కెట్టులతో చాలఅన్యాయములు జరుగుచుండెను. వస్తువుల ధరలు ఎక్కువగా పెరిగిపోయెను. ధనికులకుగూడ జీవితమునకు అత్యావశ్యకమైన వస్తువులను కొనుటకు తమ ఆదాయమునకు మీరిపోయెను, అప్పుడు ప్రభుత్వపు కంట్రోలు వచ్చినది. దీనికి రోజు ధరలను తగ్గించవలెనను ప్రజల అందోళన. వారు సఫలులగుచున్నారు, అధిక లాభవాంఛకులెందరో ఇప్పుడు జైలులో వున్నారు; వారి సరుకంతయు సర్కారు స్వాధీనమైనది గనుక తగ్గుచున్నవి.
మరి, మీరెట్లు సహాయముచేయగలరు
ఏవస్తువుకైనను ఎక్కువడబ్బిచ్చుటకు నిరాకరింపుడు. రేషనులవారు ఇంకను సాగించుచున్న వర్తకులపై దగ్గరనానుండి పోలీసుస్టేషనులో రిపోర్టుచేయుడు. మీరందరుకలిసి యోచించి ఈ అన్యాయము తలెత్తకుండ చేయుటకు దగుచర్య తీసుకొనుడు. ఇతర స్త్రీ పురుషులు కూడ ఇదేవిధముగాచేయునట్లుచేయుడు.
AAA 155
బ్లాక్‌మార్కెట్టులో ఎక్కువ డబ్బివ్వనని చెప్పడు - అప్పుడు బ్లాక్‌మార్కెట్టేయుండదు
(భారత ప్రభుత్వ ఇన్ఫర్మేషన్ మరియు బ్రాడ్‌కాస్టింగ్ శాఖవారిచే ప్రచురింపబడినది.)

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No 7, Thambu Chetty Street, G T. Madras